ప్రజాశక్తి

శనివారం 23 మార్చి 2024 | 8 పేజీలు | ఎన్‌టిఆర్ | కృష్ణా

జనసేనలో గందరగోళం

★మచిలీపట్నం ఎంపి, అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థులపై స్పష్టత కరువు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను జనసేన పార్టీ అధినేత ప్రకటించకపోవడంతో ఆ పార్టీ శ్రేణుల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. పొత్తులో భాగంగా టిడిపి మిత్రపక్షం జనసేనకు కృష్ణాజిల్లాలో మచిలీపట్నం పార్లమెంట్, అవనిగడ్డ అసెంబ్లీ స్థానాలు, విజయవాడ పశ్చిమ అసెంబ్లీ కేటాయించినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ స్థానాలపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. అంతేగాక ఆయా నియోజకవర్గాలకు జనసేన తమ అభ్యర్థులను ప్రకటించలేక పోతోంది. ఈ సీట్లలో రోజుకో అభ్యర్థి పేరు తెరపైకి వస్తుండడంతో బిజెపి, టిడిపి, జనసేన కూటమిలో గందరగోళం నెలకొంది. ప్రచారంలోనూ కూటమి వెనుకబడుతోందని జనసేన శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.

మచిలీపట్నం వైసిపి సిట్టింగ్ ఎంపి వల్లభనేని బాలశౌరి నెల రోజుల క్రితం ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత పవన్ కళ్యాణ్‌ను కలిసి జనసేనలో చేరారు. బాలశౌరి జనసేన తరుపున మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తారనే ప్రచారం జరిగింది. ఈనేపథ్యంలోనే పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జరిగిన టిడిపి, జనసేన బహిరంగ సభకు ఆయన భారీ జనసమీకరణ చేశారు. కొద్దిరోజుల అనంతరం ర్యాలీగా మోపిదేవి గుడికి వచ్చారు. అయితే ఇటీవల అద్దంకిలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి నిర్వహించిన బహిరంగ సభ ఏర్పాట్లలోగానీ, జనసమీకరణలోగానీ బాలశౌరి ఎక్కడా కనిపించలేదు. సిటింగ్ ఎంపి ఉన్న ఆయన ప్రధాని మోడీ సభకు కూడా దూరంగా ఉండటం చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే గ్రీన్ కోడ్‌తోపాటు పలు వ్యాపార సంస్థల డైరెక్టర్‌గా ఉన్న బండారు నరసింహారావు...పవన్ కళ్యాణ్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. కృష్ణాజిల్లా బాపులపాడు మండలానికి చెందిన నరసింహారావు మచిలీపట్నం ఎంపి సీటు ఆశిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. అంతేగాక పవన్ కళ్యాణ్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే మచిలీపట్నంనకు చెందిన ఎన్ఆర్ఐ పులి శేఖర్ పేరు కూడా తెరపైకి వచ్చింది. గత ఎన్నికల్లో మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బండ్రెడ్డి రామకృష్ణ కూడా టికెట్ ఆశిస్తున్నారు. గత ఎన్నికల్లో రామకృష్ణకు 1.50 లక్షల వరకు ఓట్లు వచ్చాయి. పవన్ కళ్యాణ్ పార్లమెంట్‌కు వెళ్లే ఉద్దేశం ఉంటే మచిలీపట్నం నుంచి పోటీ చేస్తారనే వార్తలూ ప్రచారంలో ఉన్నాయి.

అవనిగడ్డ, పశ్చిమ అసెంబ్లీ స్థానంలోనూ...

అవనిగడ్డ అసెంబ్లీ టికెట్‌ను జనసేన పార్టీ నుంచి పలువురు ఆశిస్తున్నారు. ఎన్ఆర్ఐలు వి. శ్రీనివాసరావు, బొబ్బా గోవర్ధన్, బండ్రెడ్డి రామకృష్ణ టికెట్ రేసులో ఉన్నారు. తాజాగా వంగవీటి రాధా జనసేనలో చేరి అక్కడి నుండి పోటీ చేస్తారనే ప్రచారం జరుగుతోంది.పశ్చిమలో జనసేన నేత పోతిన వెంకట మహేష్ సీటు ఆశిస్తున్నారు. అయితే పొత్తులో భాగంగా దీనిని మళ్లీ బిజెపికి కేటాయించినట్లు తెలిసింది. దీంతో పోతిన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్వతంత్రంగానైనా పోటీలో ఉంటానని చెబుతున్నారు.

మండలికి సీటు నిల్

పొత్తులో భాగంగా అవినగడ్డలో మాజీ మంత్రి, మాజీ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు ఈసారి పోటీచేసే అవకాశం లేకుండా పోయిందని తెలిసింది. అవనిగడ్డలో 1972 నుంచి మండలి కుటుంబం ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తోంది. 25 ఏళ్లపాటు బుద్ధప్రసాద్, ఆయన తండ్రి కృష్ణారావు ఎంఎల్ఎలుగా ఉన్నారు. బుద్ధప్రసాద్ తండ్రి వెంకటకృష్ణారావు 1972 నుంచి 1989 వరకు వరుసగా కాంగ్రెస్ అభ్యర్థిగా మూడుసార్లు విజయం సాధించారు. మండలి బుద్ధప్రసాద్ 1999, 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా, 2014 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా గెలుపొందారు.

పాముర్రులో సంధ్య కలకలం !

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి : సంధ్యా ఆక్వా ఎక్స్‌పోర్ట్సు ప్రయివేటు లిమిటెడ్ పేరుతో బ్రెజిల్ నుంచి విశాఖ పోర్టుకు వచ్చిన కంటెయినర్లలో మాదకద్రవ్యాలను సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకోవడం కలకలం సృష్టించింది. విశాఖపట్నంనకు చెందిన సంధ్యా ఆక్వా సంస్థ మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారి పక్కన కృష్ణాజిల్లా పామర్రు మండలం కురుమద్దాలి వద్ద సంధ్య ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్‌ను స్థాపించింది. రొయ్యలు ప్రాసెసింగ్ చేసి పెద్ద మొత్తంలో విదేశాలకు ఎగుమతి చేస్తోంది. రొయ్యల ప్రాసెసింగ్‌కు గతంలో ఈ సంస్థ బాలకార్మికులను ఉపయోగించిందనే ఆరోపణలు ఉన్నాయి. తాజాగా విశాఖ పోర్టులో ఈ సంస్థకు వచ్చిన కంటైనర్లో పెద్ద మొత్తంలో మాదక ద్రవ్యాలు లభించాయని తెలియడం పామర్రు ప్రాంతంలో చర్చనీయాంశమైంది.

జడ్‌పి సిఇఒ జ్యోతిబసు బదిలీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కష్ణాజిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి వీర్ల జ్యోతిబసును బదిలీ చేస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. సొంత జిల్లాలో విధులు నిర్వహించే వారిని వేరే ప్రాంతానికి బదిలీ చేయాలనే ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఆయనను బదిలీ చేసింది.

'సెంట్రల్' ఫిర్యాదులకు హెల్ప్‌లైన్ నెంబరు విడుదల

ప్రజాశక్తి - విజయవాడ : సెంట్రల్ నియోజకవర్గ ఎన్నికల అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం విఎంసి ప్రధాన కార్యాలయంలోని తన ఛాంబర్లో సెంట్రల్ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక హెల్ప్‌లైన్ వాట్సప్ నెంబర్ 9959090025 (ఎలక్షన్స్ గ్రీవెన్స్ సెల్)ను విడుదల చేశారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను మాత్రమే ఈ నెంబరు ద్వారా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.

టిడిపి అభ్యర్థులు ఖరారు

మైలవరం వసంతకు, పెనమలూరు బోడేకు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, మైలవరం, కంకిపాడు

బోడే

వసంత

టిడిపి అధిష్టానం శుక్రవారం విడుదల చేసిన మూడో జాబితాలో వసంతకు, బోడేకు చోటు దక్కింది. పెనమలూరు అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ ఎంఎల్ఎ బోడే ప్రసాద్‌ను, మైలవరం అభ్యర్థిగా వసంత కృష్ణ ప్రసాద్‌ను ప్రకటించింది. అధిష్టానంపై పోరాడి మరీ బోడే ప్రసాద్ పెనమలూరు సీటును దక్కించుకున్నారు. గత కొన్ని రోజులుగా ఈ సీటుపై జరుగున్న నాటకీయ పరిణామాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. బోడే పేరును టిడిపి అధిష్టానం మొదట రెండు జాబితాల్లో ప్రకటించలేదు. ఆయనకు సీటు నిరాకరిస్తున్నట్లు అధిష్టానం స్పష్టం చేసింది. దీంతో బోడే తీవ్ర అసంతృప్తికి గురెయ్యారు. టిడిపి అధినేత చంద్రబాబు, కుటుంబ సభ్యులు మినహా నియోజకవర్గంతో సంబంధం లేని వారెవరు వచ్చి పోటీ చేసినా తాను సహకరింబోనని, స్వతంత్రంగా పోటీ చేస్తానని తేల్చిచెప్పారు. ఆయనకు టికెట్ నిరాకరించడాన్ని నియోజకవర్గంలోని మెజార్టీ టిడిపి శ్రేణులు వ్యతిరేకించాయి. ముఖ్య నాయకులు, కార్యకర్తలు, టిడిపికి రాజీనామా చేశారు. అంతేగాక బోడే తన అనుచరులతో కలిసి యనమలకుదురు నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని ప్రకటించి ప్రచారం కూడా ప్రారంభించారు. ఈక్రమంలోనే పెనమలూరు అభ్యర్థిగా పలువురు పేర్లు తెరపైకి వచ్చాయి. తెనాలి మాజీ ఎంఎల్ఎ ఆలపాటి రాజేంద్రప్రసాద్, హీరో కృష్ణ సోదరుని కుమారుని పేరుతోపాటు మాజీ మంత్రి, దశాబ్దంపాటు టిడిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా పనిచేసిన దేవినేని ఉమా, దేవినేని చందు, దేవినేని అపర్ణ, టి.చంద్రశేఖర్ పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే బోడే ఇండిపెండెంట్‌గా పోటీకి సిద్ధపడటంతో టిడిపి అధిష్టానం ఆయనతో చర్చలు జరిపింది. బోడే మెట్టుదిగకపోవడంతో పలు దఫాలుగా టిడిపి అధిష్టానం మళ్లీ ఐవిఆర్ఎఫ్ సర్వే చేయించింది. ఈ సర్వేల్లో సానుకూలత ఉండటంతో బోడేకు సీటు కేటాయించకతప్పలేదని ఆ పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

భారీ మెజారిటీతో విజయం సాధిస్తా : బోడే

బిజెపి, జనసేన మద్దతుతో వచ్చే ఎన్నికల్లో పెనమలూరు నుండి భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని టిడిపి అభ్యర్థి బోడే ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన పెనమలూరులోని టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పెనమలూరు నుండి మరోసారి పోటీ చేసే అవకాశం ఇచ్చిన చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. తన ఆవేదనను, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని టికెట్ ఇవ్వటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బోడేకు టికెట్ కేటాయించడంతో కంకిపాడులో బాణాసంచాలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.

ఉమాకు మొండి చేయి

దేవినేని ఉమాకు సీటు దక్కకపోవడం చర్చనీయాంశమైంది. ఐవిఆర్ఎఫ్ సర్వేలో పెనమలూరు, మైలవరం అసెంబ్లీ స్థానాల్లో అత్యధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు వ్యతిరేకించడంతో ఉమాను టిడిపి అధిష్టానం పక్కనపెట్టినట్లు తెలిసింది. ప్రత్యక్ష రాజకీయాల్లో భాగంగా గత 25 ఏళ్లుగా ప్రతి ఎన్నికల బరిలో ఉంటున్న దేవినేని ఉమాకు వచ్చే ఎన్నికల్లో ఎక్కడా పోటీ చేసే అవకాశం దక్కలేదు. ఉమా టిడిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా దశాబ్దంపాటు పనిచేశారు. మాజీ మంత్రి దేవినేని వెంకట రమణ మృతి చెందిన తర్వాత 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో నందిగామ నియోజకవర్గం నుంచి, 2009, 2014 ఎన్నికల్లో మైలవరం నుంచి ఎంఎల్ఎగా అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2019 వైసిపి గాలిలో వసంత కృష్ణ ప్రసాద్ చేతిలో ఓటమిపాలయ్యారు. అయితే వైసిపి నుండి వచ్చిన వసంతకు టిడిపి అధిష్టానం మైలవరం టికెట్ కేటాయిస్తోందని తెలిసి పెనమలూరు సీటుపై ఉమా ఆశలు పెట్టుకున్నారు. కానీ సర్వేల్లో పార్టీ శ్రేణులు వ్యతిరేకించడంతో అధిష్టానం అక్కడా పక్కన పెట్టింది.

ఉమా నిరసన ప్రచారం

మైలవరం టిడిపి అభ్యర్థిగా మాజీ మంత్రి దేవినేని ఉమా పేరును ప్రకటించనందుకు నిరసనగా శుక్రవారం విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలో ప్రచార కార్యక్రమం చేపట్టారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని ఉమాపై పార్టీ శ్రేణులు ఒత్తిడి చేయడంతో ఆయన వైఎస్ఆర్ కాలనీలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, టిడిపి అధినేత చంద్రబాబు ఫోటోలతో పర్యటిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉమా నాయకత్వం వర్ధిల్లాలని, జోహార్ ఎన్టీఆర్ అని పెద్దఎత్తున నినాదాలు చేశారు. గంటకు పైగానే ప్రచారం నిర్వహించారు. సంఘీభావంగా మహిళలు, కార్యకర్తలు, నాయకులు ఆయన వెంట నడిచారు. రెండు మూడు రోజుల్లో తన నిర్ణయాన్ని ప్రకటిస్తానని చెప్పి ఉమా అక్కడి నుండి వెళ్లిపోయారు.

త్రిముఖ పోటీలో వసంతదే పైచేయి

మైలవరం టికెట్ కోసం నెలకొన్న త్రిముఖ పోటీలో వసంతదే పై చేయి అయ్యింది. వసంతతోపాటు మాజీ మంత్రి దేవినేని ఉమా, ఆ పార్టీ సీనియర్ బొమ్మసాని సుబ్బారావు టికెట్ కోసం పోటీపడ్డారు. వసంతకు సీటు ఖరారుకావడంతో ఆయన అభిమానులు, టిడిపి శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. వసంత రాకను ఉమా, బొమ్మసాని సుబ్బారావు వ్యతిరేకించారు.

విజయవాడ ఎంపి అభ్యర్థిగా కేశినేని చిన్ని

విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేనిశివనాథ్ (చిన్ని)ని అధిష్టానం ఎట్టకేలకు ఖరారు చేసింది. పలువురి పేర్లు తరపైకి వచ్చినా, బిజెపి వారు ఈ సీటుగా అడుతున్నారని ప్రచారం జరిగినా చివరికి టిడిపి అధిష్టానం కేశినేని చిన్నిని ఎంపి అభ్యర్థిగా ప్రకటించింది.

వైసిపిలోకి టిడిపి మాజీ కార్పొరేటర్లు ?

బొండా ఉమాకు వ్యతిరేకంగా పావులు

ప్రజాశక్తి - విజయవాడ : టిడిపి సెంట్రల్ నియోజకవర్గ అభ్యర్థి, మాజీ ఎంఎల్ఎ బొండా ఉమామహేశ్వరరావు వ్యవహారశైలి మింగుడుపడని ఆ పార్టీలోని పలువురు మాజీ కార్పొరేటర్లు వైసిపిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. టిడిపి మాజీ కార్పొరేటర్, ప్రస్తుతం వైసిపిలో ఉన్న ఓ నేత... బొండా వ్యతిరేక గ్రూపులతో రాయబారాలు నడుపుతూ వారిని విజయవాడ ఎంపి కేశినేని నాని వద్దకు తీసుకెళ్లేపనిలో ఉన్నట్లు తెలిసింది. బొండా ఉమాకు వ్యతిరేకంగా అసమ్మతి గళం విప్పిన పది మందికి పైగా మాజీ టిడిపి కార్పొరేటర్లు రెండు రోజుల క్రితం నగరంలోని ఓ హోటల్‌లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో టిడిపికి చెందిన ఓ మాజీ కార్పొరేటర్ గురువారం కేశినేని నాని కార్యాలయానికి తీసుకెళ్లి ఎంపి సమక్షంలో వైసిపి కండువా కప్పుకున్నట్లు తెలిసింది. ఇదే రీతిలో మిగిలిన వారు కూడా వైసిపిలోకి వెళ్లే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. వైసిపి అభ్యర్థి వెలంపల్లిటిడిపి అసమ్మతి నేతలను తనవైపునకు తిప్పుకునే పనిలో ఉన్నట్లు తెలిసింది.

రంజాన్ దీక్షల వేళలు

ఇఫ్తార్ : శనివారం సాయంత్రం 6.34

సహర్ : ఆదివారం ఉదయం 4.55

అక్రమ మద్యం వాహనం పట్టివేత

పట్టుకున్న సీసాలు

ప్రజాశక్తి - గంపలగూడెం, తిరువూరు :తెలంగాణ రాష్ట్రం నుండి తరలిస్తున్న మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో తిరువూరు సిఐ అశోక్ తెలిపారు. గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలోని పాడుబడిన పెట్రోల్ బంకు రోడ్‌లో జరిపిన వాహన తనిఖీల్లో టాటా ఎస్క్ వాహనంలో ఉన్న తెలంగాణాకు చెందిన రూ. 70 వేలు విలువైన 312 బీరు సీసాలను బోర్డర్ మొబైల్ పెట్రోలింగ్ పార్టీ టీమ్ స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులైన చంద్రర్లపాడు గ్రామానికి చెందిన కనకాల రాజేష్, షేక్ ఇస్మాయిల్‌ను అదుపులోనికి తీసుకొన్నారు. వారిపై కేసు నమోదు చేసి గంపలగూడెం తహసీల్దార్ ముందు హాజరు పరిచారు.

దేవాలయ ప్రతిష్ట

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం కీసర మున్నేటి సమీపంలో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేవాలయం, విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకుని ఆలయ ప్రాంగణంలో విశేష పూజలతో పాటు వేద స్వస్తి గోపూజ మంటపార్చనలు కుంకుమ అర్చనలు అభిషేకాలు బోనాలు సమర్పణలు నిర్వహించారు. కీసర చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవతా విగ్రహాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దంపతులు యర్రగుర్ల రామకృష్ణ, స్వాతి, ఉపాధ్యక్షులు పరిటాల కోటేశ్వరరావు, దివ్య, విగ్రహ దాత మునగ శ్రీనివాసరావు, గ్రామ ఉప సర్పంచ్ చలమల ప్రభాకర్, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ప్రతిష్ట సందర్భంగా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

మైలవరం వైసిపి పరిశీలకుడిగా హర్షవర్ధన్

ప్రజాశక్తి - మైలవరం : మైలవరం నియోజకవర్గ వైసిపి అదనపు పరిశీలకునిగా కర్ర హర్షవర్ధన్ రెడ్డిని నియమించినట్లు వైసిపి మైలవరం నియోజకవర్గ అభ్యర్థి సర్నాల తిరుపతిరావు తెలిపారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారం హర్షవర్ధన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. మైలవరంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలమైన కేడర్ ఉందని తనను అధిష్టానం పరిశీలకుడిగా నియమించిందన్నారు. పార్టీకి తన సేవలను అందించి తిరుపతిరావును గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మరో పరిశీలకులు అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, ఎఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, జొన్నలగడ్డ గంగాధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి నెమలి బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి - గంపలగూడెం : ఉమ్మడి కృష్ణాజిల్లాలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు నేటి నుండి (శనివారం) ఘనంగా ప్రారంభ మవుతు న్నట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎన్‌వి. సాంబ శివరావు తెలిపారు. ఈ నెల 23 నుండి 28 వరకు జరగనున్న ఈ బ్రహ్మోత్సవాల్లో శ్రీ స్వామివారి కళ్యాణం 25వ తేదీ సోమవారం రాత్రి వైభవంగా జరుగు తుందన్నారు. వారం రోజులపాటు జరగనున్న ఈ బ్రహ్మోత్సవాల్లో యాత్రికుల సౌకర్యార్థం, జల్లు స్నానాలకు ఏర్పాట్లు, విద్యుత్ దీపాలు, మంచినీరు తదితర ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఉత్సవాలకు వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు : డిసిపి

మొరుసుమల్లి గ్రామం వద్ద అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ తనిఖీ చేస్తున్న రూరల్ డిసిపి

ప్రజాశక్తి - మైలవరం : చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని విజయవాడ రూరల్ డిసిపి కె.శ్రీనివాస్ హెచ్చరించారు. త్వరలో ఎపిలో జరుగుతున్న ఎన్నికల దృష్ట్యా శుక్రవారం మండలంలోని మర్సుమల్లి గ్రామం వద్ద అంతరాష్ట్ర చెక్‌పోస్ట్‌ను పరిశీలించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర ప్రాంతాల నుండి డబ్బు, మద్యం తరలిస్తుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి మురళీమోహన్, సిఐ కిషోర్ బాబు, ఎస్ఐ హరిప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

దంత సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

దంత సంరక్షణ గురించి వివరిస్తున్న డాక్టర్ వరుణ ప్రియాంక

ప్రజాశక్తి - మైలవరం : దంత సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని డాక్టర్ ఎన్.వరుణ ప్రియాంక తెలిపారు. స్థానిక లక్కిరెడ్డి బాల్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆ కళాశాల దత్త గ్రామమైన కనిమేర్ల తండాలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపులో భాగంగా శుక్రవారం ఉచిత దంత వైద్య శిబిరం, ప్రపంచ నీటి దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దంత సమస్యలను గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకుంటే దంతాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. అనంతరం ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : బాలల చట్టాలపై అవగాహన సదస్సు, సామర్థ్యం పెంపుదల కార్యక్రమం శుక్రవారం స్థానిక గురుకుల పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిల్లకల్లు ఐసిడిఎస్ ఎసిడిపిఒ నాగమణి మాట్లాడుతూ బాల్యవివాహ నిరోధక చట్టం - శిక్షలను గురించి విద్యార్థినులకు వివరించారు. ముఖ్యంగా బాలల ఎదుగుదల కుటుంబసభ్యుల మధ్య తరువాత పాఠశాల ద్వారానే జరుగుతాయన్నారు. ఉన్నత చదువుల ద్వారా ఉద్యోగోన్నతులు సాధించే క్రమంలో బాలల చట్టాలను ఉపయోగించుకోవాలని అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డిసిపిఒ) రాజేశ్వరరావు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఇంటివద్ద కాని మరెక్కడైనా ఇబ్బందికరంగా ఎవరైనా ప్రవర్తిస్తే వెంటనే 1098 (చైల్డ్ లైన్)కు ఫోన్‌చేసి తెలిపితే వెంటనే వారిని కాపాడతామన్నారు. బాలలకు జీవించే హక్కు, రక్షణ, అభివృద్ధి, భాగస్వామ్య హక్కుల ద్వారా, చట్టాలను అమలు చేయించే సంస్థల ద్వారా తమను తాము కాపాడుకోవచ్చని తెలిపారు.

ఎన్ టి ఆర్ జిల్లా లీగల్ కామ్ ప్రొహిబిషన్ (పోక్సో) ఆఫీసర్ కట్టా కిరణ్ కుమార్ లైంగిక వేధింపుల నివారణ చట్టం గురించి, శిక్షలను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, సోషల్ వర్కర్ లత, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రజనీజ్వాల, బీబీజాన్, శారద, సువర్ణ, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో పెన్షన్ అంశం చేర్చాలని వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వికలాంగుల పెన్షన్లు పెంచాలని, ఈ విషయాన్ని టిడిపి మేనిఫెస్టోలో పెట్టాలని వికలాంగులు శుక్రవారం జగ్గయ్యపేట టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి పార్టీల అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ వికలాంగుల అధ్యక్షులు వడ్డేపూడి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో శ్రీరాం నివాసంలో ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. వికలాంగుల సమస్యలపైన స్పందించిన తాతయ్య టిడిపి అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గోనే విజయలక్ష్మి, వడ్డెంపుడి అచ్చయ్య, చీకటిమల్ల రామకృష్ణ,

గడుపుడి శ్రీనివాసరావు, రవి, శ్రీనివాస్, నరసింహారావు, కిరణ్, కోటేశ్వరరావు, హరి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

'పోషకాహార' మార్చ్

ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : పోషకాహార పక్వడా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం అంగన్వాడీ కార్యకర్తలు ఆధ్వర్యంలో పోషకాహార మార్చ్, పలు నినాదాలు చేసుకుంటూ నిర్వహించారు. బాలింతలకు, గర్భిణులకు చిన్నారులకు, కిషోర బాలికలకు పౌష్టికాహారం తృణ ధాన్యాలు వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు గురించి అవగాహన కల్పించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ లక్ష్మి భార్గవి సూచనలతో చేపట్టిన ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు, ఎఎన్ఎమ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గరికపాడు బోర్డర్ చెక్‌పోస్ట్ పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని జిల్లా సరిహద్దు, ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన గరికపాడు చెక్‌పోస్ట్‌ను శుక్రవారం సాయంత్రం సూర్యాపేట జిల్లా ఎస్‌పి, ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ డిసిపి కంచి శ్రీనివాసరావు పరిశీలించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు ప్రాంతంలో ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.

వత్సవాయిలో టిడిపిలో చేరిన రంగా, తదితరులు

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట, వత్సవాయి : వత్సవాయి మండలం, వత్సవాయి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు చల్ల రంగా శుక్రవారం వైసిపి నుండి టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి తాతయ్య కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల టిడిపి అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు కనతాల రామకృష్ణ, గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు. **నందిగామ** : పట్టణ 9వ వార్డు వైసిపి కౌన్సిలర్ విశ్వనాథపల్లి వాణి వైసిపిని వీడి టిడిపిలో చేరారు. శుక్రవారం విజయవాడ గురు నానక్ కాలనీలో టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో నందిగామ పట్టణానికి చెందిన 9వ వార్డు వైసిపి కౌన్సిలర్ విశ్వనాథపల్లి వాణి, మాజీ ఎంపిటిసి ప్రత్తిపాటి జయరామారావు, తొమ్మిదో వార్డు వైసిపి ఇన్‌ఛార్జ్ కృపారావు, అతోటి నాగరాజు, ఇంద్రకంటి కాశి వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. పట్టణ టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నేతల బృందం టిడిపి, బిజెపి, జనసేన నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్యతో కలిసి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా విజయవాడ ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాద్ (చిన్ని) ఆహ్వానించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడారు.

జగ్గయ్యపేటలో మాట్లాడుతున్న కృష్ణంరాజు, శివప్రసాద్, తదితరులు

ప్రపంచ జల దినోత్సవం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా వాన్ని జూపూడిలో నిమ్రా ఫార్మసి కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నీరు మానవ మనుగడకు చాలా ముఖ్యమని దాన్ని అదుపులో వాడాలని, ప్రతి ఇంటి దగ్గర ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జనార్ధన్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. **జగ్గయ్యపేట** : మండలంలోని గరికపాడు గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సంస్థ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కృష్ణంరాజు ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కృష్ణంరాజు, సేద్య విభాగపు శాస్త్రవేత్త డాక్టర్ పి.ఎన్. శివప్రసాద్ మాట్లాడుతూ నీటి కాలుష్యం, వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విస్తరణ శాస్త్రవేత్త ఐ.వెంకటరెడ్డి మాట్లాడుతూ మానవాళి నీటి ఎద్దడి వల్ల ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులకు వివరించారు. వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు, కెవికె సిబ్బంది, వ్యవసాయ పాలిటెక్నిక్ సిబ్బంది పాల్గొన్నారు.

మార్పు కోసం సిపిఎంకు మద్దతివ్వండి

● విజయవాడ 'సెంట్రల్'లో బాబూరావు పర్యటన

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావుకు మద్దతు తెలుపుతున్న సెంట్రల్ నియోజక వర్గ ప్రజలు

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరం, ముఖ్యంగా సెంట్రల్ నియోజకవర్గంలో అభివృద్ధిలో మార్పు కనిపించాలంటే సిపిఎం, వామపక్షాల అభ్యర్థికి మద్దతుగా నిలవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు కోరారు. 'మార్పు కోసం సిపిఎం' పాదయాత్ర శుక్రవారం పసుపు తోట, మధురానగర్, కాలవ కట్ట తదితర ప్రాంతాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ రాష్ట్రానికి, అమరావతికి, విజయవాడకు కేంద్రంలోని బిజెపి ద్రోహం చేసిందన్నారు. వంట గ్యాస్, విద్యుత్, చెత్త పన్ను, ఇంటి పన్నుల పెంపు పాపం వైసిపి, బిజెపిలేదనని విమర్శించారు. విజయవాడకు నీటి మీటర్లు, విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రమాదం పొంచి ఉందన్నారు. బిజెపితో జతకట్టిన టిడిపి, జనసేన పార్టీలు భారాలపై పోరాడే అర్హతను కోల్పోయాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై ప్రజలు గళం విప్పాలని కోరారు. కృష్ణానది తీరాన ఉన్నా విజయవాడ నగరపాలక సంస్థ మంచినీటితో వ్యాపారం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి నగరంలో నీటి మీటర్లు బిగిస్తున్నారన్నారు. నీటి సరఫరాపై పాలకులు దృష్టి సారించకుండా నీటి మీటర్లతో వ్యాపారం చేసేందుకు అత్యుత్సాహం చూపుతున్నారని అన్నారు. నీటి మీటర్లకు కారణమైన పట్టణ సంస్కరణలను వ్యతిరేకించే విధానం వైసిపి, టిడిపిలకు లేదని విమర్శించారు. కమ్యూనిస్టులు, పౌర సంఘాలు మాత్రమే నీటి మీటర్లు, నీటి వ్యాపారానికి వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్నాయని చెప్పారు. మధురానగర్, పసుపు తోటలో నీటి మీటర్లపై సిపిఎం నిరంతర పోరాటం సాగించి పెట్టిన నీటి మీటర్లను తొలగించేలా చేసిందన్నారు. అసెంబ్లీలో ప్రజావాణి వినిపించాలంటే సిపిఎం, కమ్యూనిస్టులను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణరావు, నాయకులు పి.కృష్ణమూర్తి, ప్రవీణ్, ఎ.వెంకటేశ్వరరావు, ఇవి నారాయణ, కృష్ణ, చిన్నా, ఆషా, షకీలా, నాగరాజు, ఎల్.వెంకటరమణ, జి.నాగరాజు, ఎం.మురళీకృష్ణ, యు.శివలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ డ్రగ్స్ వెనుక వైసిపి హస్తం : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్ రవాణాలో అగ్రస్థానంలో నిలిపారని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర ఆరోపించారు. శుక్రవారం ఆయన నివాసంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ నేడు డ్రగ్స్‌కు విశాఖపట్నంను రాజధానిగా నిలిపారన్నారు. ఇప్పటికే గంజాయితో యువత భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చారన్నారు. బ్రెజిల్ నుంచి దిగుమతి చేసుకున్న 25 వేల కిలోల డ్రై ఈస్ట్‌తో కలిపి ఉన్న డ్రగ్స్ పట్టుబడ్డాయని, ఈ డ్రగ్స్ కంటైనర్ వైసిపి నేత కూనం పూర్ణచంద్రరావు సోదరుడు వీరభద్రరావుకి చెందిన సంధ్య ఆక్వా ఎక్స్ పోర్ట్ లిమిటెడ్ కంపెనీదిగా గుర్తించారని తెలిపారు. పూర్ణచంద్రరావు ప్రకాశం

జిల్లా నాగులుప్పలపాడు మండలం వైసిపి సీనియర్ నేత అని, ఇతనికి విజయసాయిరెడ్డితో సన్నిహిత సంబంధాలున్నాయని చెప్పారు. ఈ నెల 16న కంటైనర్ పట్టుకుంటే 20వ తేదీ వరకు ఎందుకు బయట పెట్టలేదో చెప్పాలన్నారు.

కోడ్ ఉల్లంఘనపై విచారణ

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డ ఈవోపీఆర్డి శైలజ కుమారి వైసిపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని టిడిపి నాయకుల ఫిర్యాదుపై అధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు. విచారణ అధికారిగా మోపిదేవి ఎంపిడీవో శ్రీనివాసరావు, అవనిగడ్డ ఎంపిడీవో కార్యాలయానికి వచ్చి టిడిపి నాయకులు కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు స్టేట్మెంట్ రికార్డు చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శుల స్టేట్మెంట్ కూడా రికార్డు చేశారు. ఈ నివేదికను ఉన్నత అధికారులకు సమర్పిస్తామని విచారణ అధికారి తెలిపారు.

రేపు అన్నదానం

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్: బాపులపాడు మండలం కోడూరుపాడు గ్రామంలో గత 17 సంవత్సరాలుగా నిర్విరామంగా జరుగుతున్న అయ్యప్పస్వామి పూజోత్సవం ఈ నెల 24వ తేదీన వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు, వైస్ ఎంపిపి చందు రమాదేవి, శ్రీనివాసరావు గురువారం తెలిపారు. కోడూరుపాడులోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో తోట శివశంకరగురుస్వామి ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున లక్ష్మీగణపతి హోమంతో అయ్యప్పస్వామి జన్మదినోత్సవ ప్రత్యేక పూజ ప్రారంభమవుతుందన్నారు. అనంతరం అయ్యప్పస్వామికి అష్టద్రవ్యాభిషేకం, జలాభిషేక నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా యాత్రికులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.

ఇసుక తరలిస్తున్న వాహనాలు పట్టివేత

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: మండలంలోని రొయ్యూరు గ్రామం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలు ఒక ట్రాక్టర్‌ను పోలీసు అధికారులు పట్టుకుని తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుంచి ఇసుక రవాణాకు అంతరాయం ఏర్పడటంతో అక్రమ ఇసుక రవాణాకు ఇసుకాసురులు తెర లేపారు. అర్ధరాత్రి సమయం నుంచి తెల్లవారుజాము వరకు మిషన్ల ద్వారా ఇసుకను లోడ్ చేసి అక్రమ ఇసుక రవాణాకు తెరలేపారు. అందులో భాగంగా గురువారం అర్ధరాత్రి ఇసుక అక్రమంగా తరలించడంతో రెండు లారీలను ఒక ట్రాక్టర్ను పోలీసులు స్వాధీనం చేసుకుని తాసిల్దార్ కార్యాలయానికి తరలించారు. తాసిల్దార్ కుసుమకుమారి పట్టుబడిన లారీలకు జరిమానా విధించి ఇక ముందు అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూస్తామని తెలిపారు.

ప్రచారంలో రాము

హోరాహోరీగా ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-పెడన: పెడన పట్టణ పరిధిలో పలు వార్డుల్లో ఆయా పార్టీల రాజకీయ నాయకుల ఎన్నికల ప్రచారం శుక్రవారం జోరందుకుంది. అభ్యర్థులతో పాటు వారి సతీమణులు కూడా రంగంలో దిగారు. వైసిపి శాసనసభ అభ్యర్థి ఉప్పాల రాము ఆయన సతీమణి జిల్లా పరిషత్ చైర్పన్ హారికలు ఒకటి, రెండు, మూడు వార్డుల్లో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్, పర్సన్ బల్ల జోష్ణరాణి గంగయ్య, బందారు ఆనందప్రసాద్ కౌన్సిలర్లు మెట్ల గోపి, కటకం ప్రసాద్, బళ్ళ గంగయ్య, సిరివెళ్ల జయేష్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 6, 7, 8 వార్డుల్లో టిడిపి, జనసేన, బిజెపిల ఉమ్మడి అభ్యర్థి కాగిత కృష్ణప్రసాద్ ఆయన సతీమణి శిరీషతో కలిసి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరూ టిడిపి, జనసేన, బిజెపిల సంయుక్త పాలన కోసం ఎదురుచూస్తున్నారనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డ వేణుగోపాలరావు, పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య పాల్గొన్నారు.

నగదు, బంగారం స్వాధీనం

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడలో శుక్రవారం భారీగా నగదు, బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ ఎన్టిఆర్ కాంప్లెక్స్ వద్ద రెండు కేజీల బంగారం, కిలోన్నర వెండి, కోటిన్నర నగదు పట్టుబడింది. ఎన్నికల నిబంధనల మేరకు ఒక మనిషి రూ. 50 వేలు మాత్రమే తీసుకొని వెళ్లాల్సి ఉంది. ఇది నగరంలోని ఓ బంగారు షాపుకు చెందినదిగా పోలీసులు భావిస్తున్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ డిల్లీరావు

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్టిఆర్ జిల్లాలో ప్రస్తుత వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక వేసవి ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్రంలో తాగునీరు, గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై శుక్రవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ క్యాంపు కార్యాలయ వీసీ హాల్ నుంచి కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. డ్వామా పీడీ జె.సునీత తదితరులతో కలిసి హాజరయ్యారు. వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా తీసుకున్న చర్యలను సజావుగా కొనసాగించేందుకు సూచనలు చేస్తూ తాగునీటి పథకాలపైనా సీఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు జిల్లాకు సంబంధించిన స్థితిగతులను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ముఖ్యంగా మధ్యస్థ కరువు మండలాలైన తిరువూరు, గంపలగూడెం పరిధిలో తాగునీరు, ఉపాధి పనుల ప్రణాళికలను వివరించారు. అందుబాటులో ఉన్న నీటి వనరుల వివరాలను తెలియజేసి.. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా తాగునీటి సరఫరాకు తీసుకున్న చర్యలను వివరించారు. తాగునీటి పథకాల నిర్వహణపై ప్రత్యేక దష్టిసారించినట్లు తెలిపారు. ఈ విషయంలో జల వనరులు, గ్రామీణ నీటి సరఫరా, మునిసిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. బోర్‌వెల్స్‌కు అవసరం మేరకు మరమ్మతులు నిర్వహించి అవన్నీ సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అదే విధంగా జిల్లాలో ఉపాధి హామీ పథకం అమలు తీరుతో పాటు ప్రత్యేకంగా తిరువూరు, గంపలగూడెం మండలాల్లో పథకం అమలు వివరాలను వివరించారు. పని దినాల లక్ష్యం, ప్రగతి తదితర వివరాలను కలెక్టర్ వివరించారు.

డేటా సేకరణకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): అత్యవసర సేవల శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించుటకు వారి డేటా సేకరణకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థానిక క్యాంపు కార్యాలయం (కలెక్టర్ బంగ్లా) లో డిఆర్వో, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం జారీచేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం దాదాపు 33 అత్యవసర సేవల శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. వీటిలో ముఖ్యంగా పోలీస్, విద్యుత్, రవాణా, పోస్టల్ తదితర శాఖలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు ఉద్యోగులతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం ఆథరైజేషన్ లెటర్ పొందిన మీడియా ప్రతినిధులు, అత్యవసర సేవల శాఖల ఉద్యోగులకు వారి విజ్ఞప్తి మేరకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ జారీ చేయుట కోసం సంబంధిత శాఖల ఉద్యోగుల డేటా సేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించుటకు ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయవలసి ఉంటుందన్నారు. ఈ మేరకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ కే. చంద్రశేఖర రావు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి షాహిద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి 'దీవెన' సాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఒకే ప్రమాదంలో ఆరు నెలల పసికందుతో సహా తల్లి, తండ్రి సైతం వికలాంగు లుగా మారారు. వారికి దీవెన ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేశారు. లారీ ప్రమాదంలో రెండు కాళ్లు చేయి విరిగిన ఆరు నెలల పాప దక్షిత, పక్కన చేతులు, నడుము విరిగిన తల్లి శిరీష, ఆ పక్కన వార్డులోనే నడుము క్రింది భాగము విరిగి మంచం మీద ఉన్న తండ్రి వీరభద్ర స్వామి... ఇలా కుటుంబం మొత్తం రోడ్డు పాలైంది. వీరంతా గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఉన్నారు. సహాయం కొరకు దీవెన ఫౌండేషన్‌ను ఆశ్రయించారు. స్పందించిన సభ్యులు ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ వారి తరఫున ఈ ఆర్థిక సాయం గ్రూప్ వ్యవస్థాపక సభ్యులు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు హాస్పిటల్‌కి వెళ్లి అందజేశారు. ఆపదలో ఉన్న పేదవారికి సహాయం అందిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు బాధిత కుటుంబం ధన్యవాదాలు తెలిపారు.

నిత్యాన్నదానానికి రూ.10 లక్షల విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్ర కీలాద్రి, దుర్గమ్మ ఆలయం లో ప్రతిరోజూ జరిగే నిత్యాన్న దానం పథకానికి గచ్చిబౌలి, హైదరాబాద్‌లోని ఎస్‌పి సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.పుల్లా రెడ్డి రూ.10,03,000లను విరాళంగా అందజేశారు. ఈ మేరకు కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామరావు చేతుల మీదుగా దేవస్థానానికి శుక్రవారం అందజేశారు. దాత కుటుంబానికి ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం కల్పించి, వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామరావు దాతకు అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

విరాళమిస్తున్న దాతలు

దుర్గమ్మను దర్శించుకున్న జడ్జి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవ స్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ అమ్మవారి దర్శనార్థం ఆలయా నికి మధ్యప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.వెంకట రమణ శుక్రవారం విచ్చేశారు. వీరికి ఆలయ కార్య నిర్వహ ణాధికారి కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులచే వేదాశీర్వచనం కల్పించి, అమ్మవారి ప్రదం, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

అభివృద్ధికి నోచుకోని దళిత వాడలు

ప్రజాశక్తి - వత్సవాయి : గ్రామాల్లో దళిత, గిరిజన కాలనీలు అభివృద్ధికి నోచుకోలేదని జై భీమ్ రావ్ భారత్ పార్టీ జగ్గయ్యపేట అసెంబ్లీ అభ్యర్థి కరిసే.మధు పేర్కొన్నారు. వత్సవాయి మండలంలోని మక్కపేట దళిత హరిజనవాడలోని దళితులను కలసి 'కోటు' గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆదరించాలన్నారు. ఈ సందర్భంగా కరిసే మధు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగుతున్న జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపకుడు జడ శ్రావణ్ కుమార్ సారథ్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అణగారిన సమాజంలో ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ, దళితుల, జీవితాల్లో పేదరికాన్ని శాశ్వతంగా పోగొట్టేందుకు పార్టీ పోరాటాలు చేస్తుందన్నారు. దళితులు, గిరిజనులు ఆత్మ గౌరవంతో బతికే రోజులు రావాలన్నారు.

మాట్లాడుతున్న కరిసే మధు

మెట్ల మార్గంలో ఇబ్బందులపై సత్యబాబుకు వినతి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజక వర్గంలోని 50వ డివిజన్ పర్యటనలో భాగంగా శుక్రవారం కార్పొరేటర్ బి.సత్యబాబు మహంతి పురం గొల్లపాలెం గట్టు ప్రాంతాల్లో పర్యటిం చారు. నెల రోజులుగా టిఎస్‌పి స్ట్రీట్‌లో ర్యాంపు కోసం తవ్విన మెట్ల మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలు పడిపోతూ ప్రమాదాలు బారిన గురవుతున్నామని వాపోయారు. వెంటనే ర్యాంపు పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులకు సత్యబాబు విజ్ఞప్తి చేశారు. ఆలేటి వారి వీధి మేకల వారి వీధి కొండ ప్రాంతాలు కింద ప్రాంతాల్లో మంచినీటి కొరత లేకుండా సక్రమంగా అందించాలని కోరారు.

ప్రత్యేక రక్షణ దళం క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం డైరెక్టర్ జనరల్ డాక్టర్ త్రివిక్రమ్ వర్మ, డాక్టర్ నార్ల తాతారావు తాప విద్యుత్ కేంద్రం, ఇబ్రహీంపట్నం క్రీడా ప్రాంగణంలో ప్రత్యేక రక్షణ దళం క్రీడల్లో భాగంగా సిబ్బందికి విజయవాడ జోనల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, సెక్రటేరియట్, ఎయిర్‌పోర్ట్ గన్నవరం, విజయవాడ గార్డ్స్, డాక్టర్ ఎన్‌టిటిపిఎస్‌ఎస్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో డైరెక్టర్ జనరల్ డాక్టర్ త్రివిక్రమ్ వర్మ స్వయంగా బ్యాటింగ్, ఫీల్డింగ్ చేసి సిబ్బందిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడలలో నిరంతరం పాల్గొని శరీరాన్ని ఉత్సాహంగా ఉంచడం వల్ల ఒత్తిడిని జయించి మన విధుల్లో ఎల్లప్పుడూ ఆక్టివ్‌గా ఉండవచ్చని తెలిపారు. మ్యాచ్ అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ భద్రతపై పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ నాగరాజు, ఎపి ఎస్‌పిఎఫ్ జోనల్ కమాండెంట్ ముద్దాడ శంకరరావు, ఎన్‌టిటిపిఎస్ అసిస్టెంట్ కమాండెంట్ కృష్ణమాచారి, ఇన్‌స్పెక్టర్ డేవిడ్ రాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

సక్రమంగా మంచినీటి సరఫరా : కమిషనర్

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలో మంచినీటి కీసర స్కీం పైప్‌ల మరమ్మత్తులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నందిగామ మునిసిపల్ కమిషనర్ కె.హేమమాలిని ఆదేశించారు. కీసర స్కీం మరమ్మత్తులు పూర్తి చేసి మంచినీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎమినిటిస్ సెక్రెటరీలు ప్రతిరోజూ నిబంధనల మేరకు వాటర్‌లో క్లోరినేషన్ టెస్ట్‌లు విధిగా నిర్వహించాలని కోరారు. షెడ్యూల్ ప్రకారం నీటి సరఫరా విడుదల చేయాలని ఆదేశించారు. అన్ని మంచినీటి స్కీంలు అందుబాటులో ఉన్నందున అన్ని సచివాలయ పరిధిలోని మంచినీటి సమస్యలు ప్రజలు తెలిపితే త్వరితగతిన పరిష్కరించి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. వాటర్ పైప్‌లైన్ లేని ప్రాంతాలకు, నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలకు మంచినీటిని వాటర్ ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఆస్టర్ రమేష్ అమరావతి ఆసుపత్రిలో అదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మేనేజ్‌మెంట్ తెలిపింది. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరంలో కార్డియాలజీ, న్యూరాలజీ, ఆర్థో అండ్ స్పైన్ సర్జరీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, పల్మనాలజీ, ఎండోక్రైనాలజీ, రుమటాలజీ, పీడియాట్రిక్ కార్డియాలజీ తదితర నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. బిపి, షుగర్, ఇసిజి, ఎకో కార్డియోగ్రాం (గుండె స్కానింగ్), పల్మనరీ ఫంక్షన్ టెస్ట్, లివర్ ఫైబ్రో స్కాన్ పరీక్షలు కూడా చేయనున్నట్లు మేనేజ్మెంట్ సభ్యులు తెలిపారు. ఈ ఉచిత శిబిరానికి వచ్చేవారు తమ పాత వైద్య పరీక్షల రిపోర్టులు తీసుకురావాలని పేర్కొన్నారు. ముందుగా పేర్లు నమోదు చేసుకోవడానికి, ఉచిత వైద్య శిబిరం వివరాలు తెలుసుకోవడానికి 9652196997, 9553662539 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

పలు విభాగాలపై విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి - తిరువూరు : శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ విభాగాల ఆధ్వర్యంలో ఐదు రోజుల బూట్ క్యాంప్, 24 గంటల ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన బ్రెనోవిజన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహాయ సహకారాలతో సంయుక్తంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు శుక్రవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ బూట్ క్యాంపునకు చీఫ్ ట్రైనర్ యశస్వి సురభి బ్రెనోవిజన్ సొల్యూషన్స్, ఐదుగురు సిబ్బందితో హాజరయ్యారు. ఈ బూట్ క్యాంప్‌లో 400 మంది విద్యార్థులు తర్ఫీదు పొందుతున్నారు. ఐదు రోజుల శిక్షణానంతరం విద్యార్థులకు మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీపై 24 గంటల హకేథన్ ప్రోగ్రాం నిర్వహిస్తారు. విద్యార్థులకు డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాల్లో తర్ఫీదునిచ్చి సక్రమంగా శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తారు. ప్రపంచంలో వస్తున్న సాంకేతిక విప్లవం కేవలం ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్, మెషిన్ లెర్నింగ్ డేటా సైన్స్ విభాగాలలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని ప్రిన్సిపల్ తెలిపారు.

నూరు శాతం పోలింగ్ లక్ష్యం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఓటింగ్ శాతం ప్రధానంగా పట్టణ ప్రాంతంలో పెంచడమే లక్ష్యంగా ఎన్నికల నిఘా వేదిక కృషి చేస్తుందని ఆ సంస్థ రాష్ట్ర కో ఆర్డినేటర్ సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. తమ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల నిఘా వేదిక ఓటు విలువ, ఓటు హక్కు వినియోగం, పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకతపై ప్రజలను చైతన్య పరుస్తుందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 100 స్వచ్ఛంద సంస్థలు అనేకమంది ప్రజాస్వామ్య పరిరక్షణ వాదుల ఐక్యవేదికగా ఈ నిఘా వేదిక కృషి చేస్తుం దని వివరించారు. గడిచిన మూడు దశాబ్దాలుగా నిఘా వేదిక కార్యక్ర మాలను నిర్వహి స్తుందని విశదీకరిం చారు. ఎన్నికల నిర్వహణలో అనేక సంస్కరణలు కూడా నిఘా వేదిక పలు సందర్భాల్లో ప్రతిపాదించిందని తెలిపారు.



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

పోతినకు పశ్చిమ సీటు కేటాయించాలని ప్రార్థనలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పవిత్ర రంజాన్ శుక్రవారం పర్వదినాన పోతిన వెంకట మహేష్‌కు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ సీట్లు కేటాయించాలని ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున ప్రత్యేక ప్రార్థనలు జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ముస్లిం సోదరి, సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. జనసేన నాయకులు, ముస్లిం మత పెద్దలు సయ్యద్ మోబినా, అబ్దుల్ నజీబ్, షేక్ అమీర్ భాషా షర్మిల, హుస్సేన్, నసీమా, సల్మా, షాహినా, ఇబ్రహీం, ఎజాస్ పండు, పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు మజ్జిగ పంపిణీ అందజే సినట్లు స్థానిక వికాస్ తరంగణి అధ్యక్షు రాలు కొల్లా కృష్ణకుమారి తెలిపారు. దాతల సహకారంతో మజ్జిగ అందజేశా మన్నారు.

పైపులైన్ పనుల పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం 51వ డివిజన్‌లోని కుమ్మరి వీధి 3వ లైన్‌లో మంచినీరు సరిగ్గా రాక ఇబ్బంది పడటంతో స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ శుక్రవారం పైప్‌లైన్ మరమ్మతు పనులను దగ్గరుండి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పైప్‌లైన్ రిపేర్లను పూర్తి చేయాలని తెలిపారు.

కేశినేని చిన్నిని కలిసిన సౌమ్య

ప్రజాశక్తి - నందిగామ : టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) కార్యాలయంలో చిన్నికి పట్టణ టిడిపి కౌన్సిలర్లు, నేతల బృందంతో కలిసి మర్యాదపూర్వకంగా నందిగామ నియోజకవర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : పంచాయతీ పారిశుధ్య కార్మికుల ఏజెన్సీ కాంట్రాక్టు టెండర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బి రాజేష్ డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ టెండర్ విధానం కార్మికులకి తీవ్రమైన నష్టం కలుగుతుందని ఆరోపించారు. పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత టెండర్ వారికి ప్రయోజనకరంగా లాభం చేకూరుతుందని అన్నారు. టెండర్ పద్ధతి విధానాన్ని రద్దు చేయాలని, ఈ కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ శుక్రవారం ఉయ్యూరు మండలం గండిగుంట గ్రామ సచివాలయం ముందు పారిశుధ్య కార్మికులు ధర్నాకు దిగారు .ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ టెండర్ విధానంతో చాలీచాలని వేతనాలతో కార్మికులు జీవిస్తున్నారని టెండర్ పద్ధతిని రద్దు చేయాలని కోరారు. నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్ ధరలు, పెట్రోల్ డీజిల్ వంటి ధరలు రోజురోజుకి పెరుగుతున్నాయని కార్మికులకు ఇస్తున్న వేతనాలు ఏమాత్రం సరిపోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత టెండర్లు పిలిచి ప్రతి ఒక్క కార్మికులకు రోజుకి కనీసం 500 రూపాయలు వరకు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో ఒకటి అమలు చేసి గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతన రూ.15000 ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి, నాగరాజు, రంగమ్మ, రాజేశ్వరి, నాగమణి, దానమ్మ, చెల్లయ్య, హిట్లర్, శ్రీను వెంకన్న పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని నిరసన

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : ఆరోగ్యశ్రీ పథకం కింద ప్రైవేట్ హాస్పిటల్స్ కు చెల్లించాల్సిన బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించి, పథకం కొనసాగేలా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వల్లూరుపాలెం గ్రామంలో నిరసన నిర్వహించారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తున్న ప్రైవేటు హాస్పిటల్స్ కు ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదని, ఈ బకాయి బిల్లును చెల్లించకపోతే ఈ నెల 24వ తేదీ నుండి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేస్తామని హాస్పటల్ యాజమాన్యాలు ప్రకటించటం పై ప్రజలు ఆందోళన చెందుతున్నారని, ఈ బిల్లులను వెంటనే చెల్లించాలని సేలం ప్రకాష్ రావు డిమాండ్ చేశారు. ప్రతి సామాన్యుడికి ఆసరాగా ఉన్న ఆరోగ్యశ్రీ పథకాన్ని నిలిపివేయకుండా ప్రభుత్వం బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏమినేని లెనిన్,జుజ్జువరపు యోసేపు, సింహాద్రి రాంబాబు,వంద్రు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.12,58,970

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ :స్థానిక హనుమాన్ జంక్షన్ లో వేంచేసియున్న అభయాంజ నేయ స్వామి దేవస్థానం లోని హుండిలను శుక్రవారం లెక్కించారు. రెండు నెలల 11 రోజులకుగాను హుండిల ఆదాయం రూ.12,58,970 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. అలయ వెనుక భాగంలోని దేవాదాయశాఖ సత్రంలో జరిగిన హుండిల లెక్కింపును ఆర్ఆర్ పేట ఏలూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి నాగం సన్యాసిరావు పర్యవేక్షించారు. అభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ నేర్సు భూషణం పాల్గొన్నారు.

పలుచోట్ల 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలో టిడిపి జనసేన బిజెపి కూటమి పార్టీల అభ్యర్థి వెనిగండ్ల రాము పురిటిపాడు చినగోన్నూరు, పేసరమిల్లి గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీకార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటూ కరపత్రాలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మాజీ వైస్ చైర్మన్ శాయిన పుష్పవతి , శాయిన ప్రసాద్, స్వచ్ఛ ఆంధ్ర మిషన్ మాజీ వైస్ చైర్మన్ డాక్టర్ సి.ఎల్ వెంకట్రావు పాల్గొన్నారు.

నీటిని సంరక్షించుకోవడం అందరి బాధ్యత

ఉయ్యూరులో...

బాపులపాడు మండలంలోఓ మాట్లాడుతున్న జలనవరుల శాఖ ఇంజనీర్ జి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రాణకోటికి జీవనాధారమైన నీటిని పొదుపుగా వాడి వృధా చేయకుండా సంరక్షించు కోవడం ప్రతిఒక్కరి బాధ్యతగా గుర్తెరగాలని ఉయ్యూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎండి ఇ స్మాయిల్ అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నీటి పొదుపుపై రైతులకు అవగాహన కల్పించేందుకు గండిగుంటలో శుక్రవారం క్షే త్రస్థాయిలో కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులను ద్దేశించి మాట్లాడుతూ అందుబాటులో ఉన్న నీటి వనరుల వినియోగంలో అధికభాగం వ్యవసాయ రంగ ంలో వినియోగిస్తున్నట్లు నిపుణుల నివేదికలు వెల్లడిస్తున్నా యన్నారు. నీటి పొదుపు పట్ల అవగాహనతో వ్యవహరిస్తే నీటి ఆదా జరుగుతుందని సూచించారు. భవిష్యత్తు తరాలకు నీటి వనరులను సంరక్షించి అందిచాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉం దన్నారు. క్లబ్ కార్యదర్శి నల్లా శ్రీనివాస్, క్లబ్ ప్రతినిధులు నెల్లిరాంబాబు, దినవహి ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్** :అత్యంత విలువైన జలవనరులను పరిరక్షించుకోకపోతే మానవాళి మనుగడే ప్రమాదం వాటిల్లుతుందని జలవనరులశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. శ్రీనివాసరావు అన్నారు. బాపులపాడు మండలం రంగన్నగూడెంలో ఆర్ఆర్డీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ జలవనరుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహనసదస్సు నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన జలవనరుల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. శ్రీనివాసరావును ప్రజాప్రతినిధులతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో విశిష్టఅతిధిగా పాల్గొన్న రాష్ట్ర సాగునీటి సమాఖ్య అధ్యక్షుడు ఆళ్ల గోపాలకష్ణ మాట్లాడుతూ ప్రపంచంలోని జలాల్లో 97శాతం ఉప్పునీరుగా సముద్ర జలాల రూపంలో వ్యాపించి ఉందని, మిగిలిన 3 శాతంలో 1శాతం మాత్రమే ప్రజాఉపయోగార్థం ఉందని తెలిపారు. నీటి వధాను అరికట్టడం, రెయిన్ హార్వెస్టింగ్ పద్ధతుల ద్వారా మాత్రమే ప్రాణాధారమైన స్వచ్ఛమైన నీటిని పొందగలమన్నారు. విద్యార్థి దశ నుండే నీటివద్ధాను అరికట్టేందుకు, వర్షపునీటి వడిసిపట్టేందుకు అవగాహన కలిగిఉండాలని జలవనరులశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. శ్రీనివాసరావు విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి ప్రజాప్రతినిధులు జల సంరక్షణ ప్రతిజ్ఞ చేశారు. గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగా మణి,ఎంపిటీసీ సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, గ్రామ ప్రముఖులు పూసులూరు పూర్ణ వెంకట ప్రసాద్, మందపాటి రాంబాబు పాల్గొన్నారు.

కలుసుకున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలోని తాడంకి ఉన్నత పాఠశాలలో 1972-73 సంవత్సరంలో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులు మండలంలోని మంటాడ గ్రామంలో చందలూరు ప్రసాద్ ఇంటి వద్ద కలుసుకున్నారు. ఈ సందర్భంగా గతంలో జరిగిన సంఘటనలు జ్ఞాపకం చేసుకున్నారు. మండలంలోని గోపాలపాలెం, మద్రివాడ, కనుమూరు, మంటాడ, తాడంకి గ్రామాలకు చెందిన విద్యార్థులు తాడంకిలో చదివారు. రోడ్లు కరెంటు, తాగునీరు లేని సమయాల్లో కూడా తాడింగి ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించామని వారు గుర్తు చేసుకున్నారు. ఇలాంటి కలయికలు జీవితానికి పరమార్థాన్నిస్తాయని తెలిపారు. 60 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉందని పలువురు సంతోషాన్ని వెల్లిబుచ్చారు.

ఉయ్యూరుబార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసోసి యేషన్ అధ్యక్షుడు కాగిత గోపీచంద్ తెలిపారు. కార్యదర్శిగా పల్లి ఆశోక్ కుమార్, జన రల్ సెక్రటరీ జి శ్రీకష్ణకుమార్, జాయింట్ సెక్రటరీ పి శ్రీరామ్ ప్రసాద్, ట్రెజరర్ లింగా ల వసుధారాణి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ సీహెచ్ భాస్కరరావు, లైబ్రరియన్ కె గీతాంజలి, మహిళా కార్యదర్శిగా ఆర్ దివ్యాంజలి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

వైభవంగా గ్రామోత్సవం

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్: తిరుపతమ్మ, గోపయ్యస్వామి వార్ల తిరునాళ్లలో భాగంగా శుక్రవారం బాపులపాడు మండలం వీరవల్లిలో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. మేళతాళాల మధ్య ప్రత్యేక పల్లకీలో ఊరేగుతూ తమ ఇంటి ముంగిటకు వచ్చిన తిరుపతమ్మ, గోపయ్యస్వామి వార్లకు గ్రామస్తులు హారతులిచ్చి స్వాగతం పలుకగా మహిళలు పసుపు, కుంకుమలు సమర్పిం చారు. దేవస్థాన ట్రస్టీ నందమూరి మురళీకష్ణ ప్రసాద్, లంక రవి శ్రీనివాస్ పర్యవేక్షణలో కలపాల నాని, అత్మూరి బాలాజీ, కోడెబోయిన బాబి, పాలడుగు శ్రీకాంత్, కాకరాల గిరి గ్రామోత్సవంలో పాల్గొన్నారు.

వాహనాలపై సిఎం బొమ్మ తొలగింపు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇంటింటికి నిత్యవసర సరుకులు చేరవేసే వాహనాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫ్లెక్సీలు ఉండడంతో తక్షణమే వాటిని తొలగించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆదేశించారు. దీనితో వాహన నిర్వాహకులు తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని వాహనాలకు ఉన్న సీఎం ఫోటోలను తొలగించారు. అదేవిధంగా మండలంలోని సీఎం ఫోటోలతో ఉన్న ప్రతిదీ ఫోటో కనిపించకుండా కవర్ చేయాలని సూచించారు.

మున్సిపల్ పాఠశాలను సందర్శించిన కేంద్ర బృందం

- విద్యాబోధనపై సంతృప్తి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ సెంట్రల్ టీం సభ్యులతో కలిసి నగరంలోని మున్సిపల్ ప్రధాన ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించారు. తొలుత 9వ తరగతి విద్యార్థుల క్లాసు రూమ్ లో స్మార్ట్ టీవీలు, ట్యాబ్స్, ఐఎఫ్పిల పనితీరు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఫ్యూచర్ స్కిల్ ఎక్స్పర్ట్ ట్రెని తేజస్విని ఐఎఫ్పి ,స్మార్ట్ టీవీలపై సమగ్రంగా పాఠ్యాంశంపై క్షుణ్ణంగా బోధించడం, వాటి పనితీరును కేంద్ర బందానికి సవివరంగా వివరించారు. విద్యార్థులకు పాఠ్యాంశ బోధనలు అర్థమవుతున్నాయా? లేదా? అని ప్రవీణ్ ప్రకాష్ ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. స్కిల్స్ ఎక్స్పర్ట్ ట్రైనీ తేజస్వినిని ఈ సందర్భంగా ప్రవీణ్ ప్రకాష్ అభినందించారు. తరగతి ఉపాధ్యాయిని పుష్ప కుమారిని ప్రత్యేకంగా ఇంగ్లీషులో మాట్లాడి వివరించమని తెలిపారు. వారిని కూడా అభినందించడం విశేషం. బాధ్యత, అంకిత భావం, క్రమశిక్షణతో కూడిన విద్య, సమయపాలన చూసి సంతప్తి వ్యక్తం చేసి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులను పాఠశాల సమర్థవంతంగా నిర్వహించడం పట్ల అభినందించారు. కేంద్ర పరిశీలకులు ఆశిష్ కుమార్ సక్సేనా, డిప్యూటీ సెక్రటరీ, హరీష్ చంద్ర డిప్యూటీ సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ హెూమ్ అఫైర్స్, డైరెక్టర్, కష్ణాజిల్లా పరీక్షల అబ్జర్వర్ శ్రీనివాసులు రెడ్డి, రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగమణి, డీఈవో తాహెరా సుల్తానా, ఎంఈఓ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రశ్నిస్తున్న కేంద్ర బృందం సభ్యులు, రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

IN THE COURT OF THE MOTOR ACCIDENT CLAIM TRIBUNAL (HON'BLE DIST & SESSIONS JUDGE) ELURU, W.G.Dt.

M.V.O.P.No.510/2023

Between:
Desi Sivani & Others ...**Petitioners**
And
Kankanala Chowdeswara Rao & Others ...**Respondents**

R1: Kankanala Chowdeswara Rao @ Chowdesh, S/o.Vengayya, Hindu, Male, Aged about 31 Yrs, D.No.53-4-5/79/9, Society Quary, Opp: Amma Kalyana Mandapam, Sunnapu Batti Centre, Kreesturajapuram, Vijayawada, Krishna District, Driver - Cum-owner of I-20 ASTA CRDI Car bearing No. AP37DP-4872.

పై నంబరు దావాలో R1 కు నోటీసులు అమలు కొరకు పైకోర్టు వారు ఆర్డరు వేసినారు. పైకోర్టులో ది. 11-4-2024 ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరు అయి తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల దావా పరోక్షమున విచారించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కొల్లు శ్రీనివాసరావు
కొప్పర్తి పాండురంగారావు
అడ్వకేట్స్, ఏలూరు.
ఏలూరు
తేది. 21-3-2024

ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచి** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వాసిరెడ్డి వేణు,** తండ్రి: నరసింహారావు, వయస్సు : 45 సం॥, నివాసం: కొడవటికల్లు గ్రామం, చందర్లపాడు మండలం ఎన్.టి.ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావునసదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లయిములు, తనఖాలు, అగ్రిమెంట్‌లు,కోర్టువివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 7 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్థి

ఎన్.టి.ఆర్.జిల్లా, నందిగామ సబ్ రిజిస్ట్రార్ ఇలాఖా, చందర్లపాడు, కొడవటికల్లు గ్రామపంచాయితీ ఏరియాలోని, కొడవటికల్లు గ్రామంలో ఆర్.యస్. నెం. 119/2, దాఖలా య. 290.4 చ॥గ॥ మిం.లే, **డాక్యుమెంట్ నెం. 7205/2024,** నందు గల ఆర్‌సిసి డాబాకి హద్దులు : **తూర్పు** : రోడ్డు, **దక్షిణము** : దారి, **పడమర** : మేదరమెట్ల కోటయ్య గారి ఆస్థి, **ఉత్తరం** : రాచబంటి సైదులు గారి స్థలం.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం, 9848022542

ఫిర్యాదుల పరిష్కారం దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్నికలను నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. సీ-విజిల్, 1950 హెల్ప్‌లైన్, నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్ (ఎన్‌జిఎస్‌పి), కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ (0866-2570051) తదితరాల ద్వారా వచ్చే ఫిర్యాదులను నాణ్యతతో సత్వరం పరిష్కరించాలన్నారు. నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన జెసి డాక్టర్ పి.సంపత్ కుమార్, విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో కలిసి రిటర్నింగ్, వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఏటూరు గ్రామపంచాయతీ కార్యాలయం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. **తేది : 20-3-2024**

ఎన్‌టిఆర్ జిల్లా, చందర్లపాడు మండలం, ఏటూరు గ్రామపంచాయతీ పరిధిలో 2024-25 సంవత్సరమునకు అనగా ది. 01-04-2024 నుండి ది. 31-3-2025 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు 21-3-2024న ఉదయం 10-00 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు షరతులకు ఈ కార్యాలయము పనిచేయు వేళల్లో తెలుసుకొన గలరు.

వ.నెం.	వివరము	కాలము	ధరావత్తు
1.	వీధి దీపాల నిర్వహణ-2	ది. 01-04-2024 నుండి	
2.	త్రాగునీటి సరఫరా నిర్వహణ-2	ది. 31-3-2025 వరకు	2000/-
3.	పారిశుధ్య నిర్వహణ-2	(ఒక సం॥ కాలము)	

సం॥ మామిడి వెంకటేశ్వరరావు,
సర్పంచ్, ఏటూరు గ్రామపంచాయతీ

సం॥ కె.నాగరాణి
పంచాయతీ కార్యదర్శి, ఏటూరు

తుర్లపాడు గ్రామపంచాయతీ కార్యాలయం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. **తేది : 20-3-2024**

ఎన్‌టిఆర్ జిల్లా, చందర్లపాడు మండలం, తుర్లపాడు గ్రామపంచాయతీ పరిధిలో 2024-25 సంవత్సరమునకు అనగా ది. 01-04-2024 నుండి ది. 31-3-2025 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు 21-3-2024న ఉదయం 10-00 గం.ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు షరతులకు ఈ కార్యాలయము పనిచేయు వేళల్లో తెలుసుకొన గలరు.

వ.నెం.	వివరము	కాలము	ధరావత్తు
1.	వీధి దీపాల నిర్వహణ-2	ది. 01-04-2024 నుండి	
2.	త్రాగునీటి సరఫరా నిర్వహణ-2	ది. 31-3-2025 వరకు	2000/-
3.	పారిశుధ్య నిర్వహణ-2	(ఒక సం॥ కాలము)	

సం॥ వేల్పుల జయమ్మ
సర్పంచ్, తుర్లపాడు గ్రామపంచాయతీ

సం॥ కె.నాగరాణి
పంచాయతీ కార్యదర్శి, తుర్లపాడు

గ్రామపంచాయతీ కార్యాలయము, గుడ్లవల్లేరు

ఆర్ఓసి నెం. 09/2024 **తేది : 18-03-2024**

కృష్ణాజిల్లా, గుడ్లవల్లేరు మండలం, గుడ్లవల్లేరు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ నుదహరించిన పనులు ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు అనగా ఒక సం॥ కాలమునకు పనిచేయుటకుగాను ది. 26-03-2024వ తేదీ మంగళవారం ఉదయం 10-00 గం.ల నుండి 01-00 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయము వద్ద పంచాయతీ కార్యదర్శి వారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు ఉదయం గం.03-00 లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు ధరావత్తు లేదా హామీపత్రము చెల్లించిన రశీదు ఇందుతో జతపరచవలెను. ప్రభుత్వ షరతులకు లోబడి లేబర్ ఆఫీసర్ - యన్.యం.ఆర్. డైలీ రేటుకు అనుసరించి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనిపేరు	పనిచేయు కాలము	ధరావత్తు లేదా హామీపత్రము
1.	పారిశుధ్య పనులు నిర్వహించుటకు 30 మందిని సరఫరా 20 మంది పురుషులు, 10 స్త్రీలు (20+10) = 30	ది.01-04-2024 నుండి ది.31-3-2025 వరకు	రూ.5000/-లు లేదా హామీపత్రము
2.	నీటి సరఫరా నిర్వహణకు-2 (ఇద్దరు) ఆపరేటర్లు	- డిటో-	రూ.5000/-లు లేదా హామీపత్రము
3.	నీటి సరఫరా నిర్వహణ సహాయకులు-5 (ఐదుగురు)	- డిటో-	రూ.5000/-లు లేదా హామీపత్రము
4.	పారిశుధ్య ట్రాక్టర్-2, వ్యాను నడుపుటకు-1 (మొత్తం ముగ్గురు) డ్రైవర్లు కావలెను. (లైసెన్సు తప్పనిసరి)	- డిటో-।	రూ.5000/-లు లేదా హామీపత్రము
5.	వీధి దీపాల నిర్వహణ నిమిత్తం ఎలక్ట్రీషియన్‌గా వ్యక్తి సేవలు మాత్రము.	- డిటో-	రూ.5000/-లు లేదా హామీపత్రము

నోట్:-1 ప్రసుతము పనిచేయుచున్న వారికి, చేయించుచున్న వారికీ ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పనిచేయు వారికి, టెండరుదారునికి వయస్సు 58 సం॥లు లోపు ఉండవలెను. 3) పంచాయతీ నిధులు నిల్వలను బట్టి సొమ్ము చెల్లింపు జరుగును. 4) గ్రామపంచాయతీ కార్యదర్శి వారు చెప్పిన పనిచేయవలెను. రోజుకు 8 (ఎనిమిది) గంటలు పనిచేయవలెను. (5) టెండర్లు స్వీకరించుటకు, తిరస్కరించుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. (6) సంబంధిత అధికారుల నుండి అనుమతి ఉత్తర్వులు పొందిన తదుపరి టెండరులో నమోదు కాబడిన మొత్తము చెల్లించబడును. దానికి లోబడి టెండర్లు దాఖలు చేయవలెను.

సం/- ప్రత్యేక అధికారి
గ్రామపంచాయతీ, గుడ్లవల్లేరు

సం/- పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, గుడ్లవల్లేరు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ శ్రీ దివంగత అల్లు నాగేశ్వరరావు గార్ల కుమారులు అల్లు అశోక్, అల్లు నరేష్, డోర్ నెం. 76-17-840, 203, న్యోస్ గెలాక్సీ అపార్ట్‌మెంట్, అట్కిన్సన్ హైస్కూల్ ఎదురుగా, భవానిపురం, విజయవాడ - 520012. వాస్తవ్యులు నుండి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

కృష్ణాజిల్లా, విజయవాడ, వంగవోలు వెంకట దుర్గా ప్రసాద్, తండ్రి (లేటు) వి.నాగభూషణం చారి, మెయిన్‌రోడ్డు, కొండపల్లి - 521220. తన స్వార్జితపు సొమ్ముతో క్రయం పొందిన విజయవాడ, విద్యాధరపురం విలేజి, పోర్షన్‌లోని రి సర్వే నెం. 67/ఎ, 67/డి లోని వై.వి.రావు ఎస్టేట్స్, లోటస్ ప్లాట్స్ యందు 9వ లైన్, ప్లాట్ నెం. 317, 195 చదరపు గజములు స్థిరాస్తిని కొనుగోలు చేయుటకు నా క్లయింట్ అల్లు అశోక్, అల్లు నరేష్ గారు ఖరారు పర్చుకొని యున్నారు. సదరు ఆస్తి దస్తావేజు నెం. 264/2003 విజయవాడ తాలూకా జిపిఏ హోల్డర్, N.ANATHA RAMULU కొండపల్లి నుండి ఇబ్రహీంపట్నం రింగ్‌లో గల జిరాక్స్ సెంటర్‌కు ఆటోలో ది. 05-03-2023 వెళుతుండగా పైన తెలిపిన డాక్యుమెంట్స్‌తో పాటు ఇతరితర కాగితములు గల కవర్ ఆటో నుండి జారిపోయినది. ఆ మేరకు ది.10-3-2024న ప్రజాశక్తిలో ఒక ప్రకటన కూడా ఇచ్చి, తదుపరి పోలీసు వారికి కూడా కంప్లయింట్ ఇచ్చియున్నారు. వారు కూడా ఎంక్వయిరీ చేసి, వంగవోలు వెంకట దుర్గా ప్రసాద్ గారి జిపిఏ హోల్డర్ అనంతరాములు గారికి మిస్సింగ్ సర్టిఫికెట్ ఇచ్చియున్నారు. అందుచేత, నా క్లయింట్ అల్లు అశోక్, అల్లు నరేష్ గారు పై పేర్కొన్న ఈ దిగువ షెడ్యూలాస్తిని క్రయం పొంది రిజిస్ట్రేషన్ చేయించుకొనుటకు ఎవరికైనా ఎట్టి అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని వున్న యెడల 10 దినములలోగా ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు. ఏ అభ్యంతరములు లేని యెడల నా క్లయింట్ సదరు ఆస్తిని సక్రమమైన దస్తావేజులపై రిజిష్టరు చేయించుకోగలరు.

ఇట్లు
ఎస్.ఎ.మజీబ్ పాషా,
అడ్వకేట్,
ఇబ్రహీంపట్నం, విజయవాడ.
ఎన్‌టిఆర్ జిల్లా.
సెల్ : 8309504604, 8977660007
లేదా 9966111163, 9700000585

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 517 / 2023
ఇన్
ఓ.ఎస్.నెం.208 / 2017

యర్రంశెట్టి శ్యామల వగైరా ...పిటిషనరు/వాదులు
మరియు
బట్టు చినసుబ్బారావు (డైడ్) వగైరాలు ... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

2 టు 5 మరియు 7 రెస్పాండెంట్ల అడ్రసులు:
2. బట్టు బూసెమ్మ, భర్త: (లేటు) చినసుబ్బారావు, హిందువు, వయస్సు 64 సం॥లు, గృహిణి, ఐనంపూడి గ్రామం, పామర్రు మండలం, కృష్ణాజిల్లా.
3. బట్టు రాఘవులు, తండ్రి: (లేటు) చినసుబ్బారావు, హిందువు, వయస్సు 51 సం॥లు, వ్యవసాయం, ఐనంపూడి గ్రామం, పామర్రు మండలం, కృష్ణాజిల్లా.
4. బట్టు వెంకటేశ్వరరావు, తండ్రి: (లేటు) చిన సుబ్బారావు, హిందువు, వయస్సు 50 సం॥లు, వ్యవసాయం, ఐనంపూడి గ్రామం, పామర్రు మండలం, కృష్ణాజిల్లా.
5. బట్టు నాని, తండ్రి: (లేటు) చినసుబ్బారావు, హిందువు, వయస్సు 48 సం॥లు, వ్యవసాయం, ఐనంపూడి గ్రామం, పామర్రు మండలం, కృష్ణాజిల్లా.
7. బట్టు చిన్నారి, తండ్రి: (లేటు) చినసుబ్బారావు, హిందువు, వయస్సు 44 సం॥లు, గృహిణి, ఐనంపూడి గ్రామం, పామర్రు మండలం, కృష్ణాజిల్లా,

పై నెంబరు గల ఫైనల్ డిక్రీ పిటిషన్లో 2 టు 5 మరియు 7వ రెస్పాండెంట్లకు పై కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు జరుపుటకు పై కోర్టువారు ఉత్తర్వులు యిచ్చియున్నందున యిందుమూలముగా తెలియజేయటమైనది. కావున ది.02-04-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ, మీ తరపున న్యాయవాది గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపవలెను. లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 02-04-2024
గుడివాడ.
తేదీ: 21-03-2024.

ఇట్లు
కొడాలి హరినాథ్
అడ్వకేట్, గుడివాడ, కృష్ణాజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం, తక్కెళ్ళపాడు

నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా

టెండరు ప్రకటన

ఆర్ఓసి నెం. **తేదీ : 21.3.2024**

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం తక్కెళ్లపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2024-25 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది. 27.3.2024 వ తేదీన ఉదయం 12.00 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మధ్యాహ్నం గం. 3.00.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తి వివరాలు ఆఫీసు పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

కాల పరిమితి 01-04-2024 నుండి 31-3-2025 వరకు

వ.నెం.	పని పేరు	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు ఒకరు	రూ.1,000-00
2.	మంచినీటి పనుల నిర్వహణకు ఒకరు	రూ.1.000-00
3.	వీధి విద్యుత్‌దీపాల నిర్వహణకు ఒకరు	రూ.1,000-00

గమనిక : 1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత. 2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు 3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు. 4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ మార్కపూడి ఏసమ్మ,
సర్పంచ్, తక్కెళ్ళపాడు
నందిగామ మండలం, కృష్ణాజిల్లా

సం॥ కె.సీతారామిరెడ్డి
పంచాయతీ కార్యదర్శి, తక్కెళ్ళపాడు
నందిగామ మండలం, కృష్ణాజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం, లింగాలపాడు

నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా

టెండరు ప్రకటన

ఆర్ఓసి నెం. **తేదీ : 22.3.2024**

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం లింగాలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2024-25 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది. 28.3.2024 వ తేదీన ఉదయం 12.00 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మధ్యాహ్నం గం. 3.00.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తి వివరాలు ఆఫీసు పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

కాల పరిమితి 01-04-2024 నుండి 31-3-2025 వరకు

వ.నెం.	పని పేరు	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు ఒకరు	రూ.1,000-00
2.	మంచినీటి పనుల నిర్వహణకు ఒకరు	రూ.1.000-00
3.	వీధి విద్యుత్‌దీపాల నిర్వహణకు ఒకరు	రూ.1,000-00

గమనిక : 1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత. 2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు 3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు. 4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ బొల్లినేని పద్మజ,
సర్పంచ్, లింగాలపాడు
నందిగామ మండలం, కృష్ణాజిల్లా

సం॥ కె.సీతారామిరెడ్డి
పంచాయతీ కార్యదర్శి, లింగాలపాడు
నందిగామ మండలం, కృష్ణాజిల్లా

గ్రామ పంచాయతీ కార్యాలయం-చేదుర్తిపాడు

నందివాడ మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం: 02/2024/ పిఎస్ **తేది: 20-03-2024**

కృష్ణాజిల్లా నందివాడ మండలం, చేదుర్తిపాడు గ్రామపంచాయతీ నందు ఈ దిగువ షెడ్యూల్లో చూపిన ప్రకారం కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై ది. 01-04-2024 తేదీ నుండి ది. 31-03-2025వ తేదీ వరకు పనిచేయుటకు గాను ది. 28-03-2024వ తేదీ ఉదయం 11 గం.ల నుండి సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారులు సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు లేదా సాల్వెన్సీ సర్టిఫికెట్ చెల్లించి ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు కార్యాలయము పని వేళలయందు పంచాయతీ కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	సంఖ్య	పనికాలము	ధరావతు
1)	ట్యాంక్ వాచర్	1	ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు	రూ.500/- లేదా తత్సమానపత్రము
2)	ఎలక్ట్రిషియన్	1	-డిటో-	-డిటో-

గమనిక :
1. గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ ఇవ్వబడును.
2.గతంలో పనిచేసిన,అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3. ఏ కారణము చేతనైనా టెండర్లు నిరాకరించుటకు గానీ, రద్దు చేయుటకు గానీ గ్రామ పంచాయతీ వారికి సంపూర్ణ అధికారం కలదు.

సం/- బొల్లం వేణుగోపాలరావు సర్పంచ్,
గ్రామ పంచాయతీ, చేదుర్తిపాడు

సం/- జన్ను ఈశ్వరికుమారి, పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ, చేదుర్తిపాడు.

గ్రామ పంచాయతీ కార్యాలయం, కమ్మవారిపాలెం

నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా

టెండరు ప్రకటన

ఆర్ఓసి నెం. **తేదీ : 21.3.2024**

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం కమ్మవారిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 2024-25 సం. నకు కాంట్రాక్టు లేబర్ పద్ధతి పై ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు గాను ది. 28.3.2024 వ తేదీన ఉదయం 12.00 గం. లకు సీల్డు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మధ్యాహ్నం గం.3.00.ని.లకు టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. పూర్తివివరాలు ఆఫీసు పనివేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

కాల పరిమితి 01-04-2024 నుండి 31-3-2025 వరకు

వ.నెం.	పని పేరు	ధరావత్తు
1.	పారిశుధ్య పనులు నిర్వహణకు ఒకరు	రూ.1,000-00
2.	వీధి విద్యుత్‌దీపాల నిర్వహణకు ఒకరు	రూ.1,000-00

గమనిక : 1. గతంలో గ్రామ పంచాయతీ లో పని చేసిన వారికి ప్రాధాన్యత. 2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు 3.టెండర్లు నిర్వహణ లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయతీ కి పూర్తి అధికారం కలదు. 4.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీ కి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

సం॥ పెంటమాల నిర్మల
సర్పంచ్, కమ్మవారిపాలెం
నందిగామ మండలం, కృష్ణాజిల్లా

సం॥ రాంజీ
పంచాయతీ కార్యదర్శి, కమ్మవారిపాలెం
నందిగామ మండలం, కృష్ణాజిల్లా

పౌష్టికాహారంపై అవగాహనా ర్యాలీ

ఘంటసాలలో...

చల్లపల్లిలో...

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళంలో పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అంగన్వాడీలు, తల్లులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ ఐసీడీఎస్ సూపర్వైజర్ మేరీ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఐసీడీఎస్ ద్వారా మంచి ఆహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. గర్భిణీల్లో రక్తహీనత లేకుండా ఉండేందుకు పాలు, గుడ్డు, ఖర్జూరం, పల్లీ చెక్క, ఇతర పదార్థాలు అందించి పుట్టబోయే బిడ్డకు సమతుల్యమైన ఆహారం అందించటం జరుగుతుందన్నారు. చిన్నారులకు అంగన్వాడీల్లో విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించి వారి ఎదుగుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం సెక్టార్ పరిధిలోని అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** పోషణ్ అభియాన్ పోషణ సంబరాలు సందర్భంగా ఐసిడిఎస్ పిలుపు మేరకు అంగన్వాడీ కార్యకర్తలు పలు కార్యక్రమాలు నిర్వహించారు. పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పిస్తూ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. చల్లపల్లి మండల పరిధిలోని చల్లపల్లి 12వ అంగన్వాడీ కేంద్రం, నడకుదురు 2, నిమ్మగడ్డ, వెలివోలు యార్లగడ్డ అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం పోషణ పక్వాడ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు, పిల్లల కు,తల్లులకు బాలింతలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ కార్యకర్తలు సూచించారు. పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరిస్తూ ర్యాలీ నిర్వ హించి అవగాహన కల్పించారు. కిషోర్ బాలికలకు ఆటల పోటీలు, సైకిల్ పోటీలునిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సిఐ

ప్రజాశక్తి-గన్నవరం : రోడ్డు ప్రమాదాల పట్ల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ట్రాఫిక్ సిఐ పెద్దిరాజు చెప్పారు. గన్నవరం డిఎస్పీ జయ సూర్య ఆదేశాలపై గన్నవరం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పెద్ది రాజు సిబ్బంది తో కలిసి గన్నవరం లో ఉన్న ప్రైవేట్ స్కూళ్ల లో బస్‌డ్రైవర్లకు రహదారి ప్రమాదాల నివారణపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గన్నవరం నేషనల్ హై వే నుండి వెళుతున్న సమయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలను పాటించాలని, ముఖ్యముగా (కాలేజీ) స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్లు ఎల్లవేళలా కండిషన్లో ఉండేలాగా చూసుకోవాలని చెప్పారు. స్కూల్ విద్యార్థిని విద్యార్థులను తరలించే సమయాలలో వేగంగా కాకుండా రహదారిని బట్టి ప్రయాణాలను కొనసాగించాలని సూచించారు. స్కూల్ లో చదివే విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తును మీ చేతుల్లో ఉంచారనే సంగతిని మరిచిపోవద్దని పేర్కొన్నారు. కాలేజీకి సంబంధించిన బస్సులు రోడ్డుపై అడ్డదిడ్డంగా పెట్టకుండా ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా విద్యార్థులను బస్సులో ఎక్కించుకొని వారి యొక్క గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చాలని ఆదేశించారు. బస్సు డ్రైవర్లు డ్రైవింగ్ చేసే సమయాలలో మద్యం సేవించరాదని అలా సేవించిన ఎడల డ్రైవర్ల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎప్పటి కప్పుడు బస్సు స్థితిగతులను గురించి యాజమాన్యాలతో మాట్లాడుతూ అవసరం మైనటు వంటి రిపేర్ లను, టైర్లు సురక్షితంగా ఉన్నవి లేనిదే అని ప్రతిరోజు గమనించు కోవాలని డ్రైవర్లకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ కేశవరావు మరియు పోలీస్ సిబ్బంది స్కూల్ డ్రైవర్లు పాల్గొన్నారు.

బహిరంగ వేలం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ రోజువారి ఆశీల పాట బహిరంగ వేలంలో కొండవీటి పవన్‌కుమార్ రూ.16.5 లక్షల రూపాయలకు అత్యధికంగా పాడిపాట దక్కించుకున్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గో రుముచ్చు ఉమా అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ వేలంలో ఆరుగురు పాటదారులు 5 లక్షల డిపాజిట్ చేసి పాటలో పాల్గొన గా కొండవీటి పవన్ కుమార్ హక్కుదారునిగా నిలిచి పాట దక్కించుకున్నారు. గత ఏడాది రూ 13. 7 5 లక్షలకు పాడుకోనగా ఈ ఏడాది 2 లక్షల 30 వేల రూపాయలు అధికంగా పాడారు. దీనితో ఈ ఏడాది 230 వేల రూపాయలు అధిక ఆదాయం వచ్చినట్లు ఈవో తోట శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

బోడే ప్రసాద్‌కు అభినందనలు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడులో టిడిపి నాయకులు బోడే ప్రసాద్‌ను నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ముప్పా రాజా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జోగి రమేష్ ఓటమి ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కంకిపాడు గ్రామ అధ్యక్షులు బోయిన నాగరాజు, ఉయ్యూరు మండల అధ్యక్షులు జరుగు ఆదినారాయణ, కంకిపాడు మండల ఉపాధ్యక్షులు దారం రమేష్, కార్తికేయ పాల్గొన్నారు..

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-పమిడిముక్కల : రాబోయే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకొని సైబర్ నేరాలకు తావు లేకుండా చేయాలని ఎస్సై కుడిపూడి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలం లోని కష్టాపురం, పైడికొండ పాలెం, వీరంకిలాకు తదితర గ్రామాల్లో ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ప్రశాంతంగా ఉండాలని, పేకాట కోడిపందాలు అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. ఎన్నికలకు సంబంధించి ఏదైనా సమస్య ఉంటే వెంటనే తెలియజేయాలన్నారు. **ప్రజాశక్తి-పెడన :** ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు మొబైల్ ఎల్ఈడీ వాహనాన్ని పెడన నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి పి వెంకట రమణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎక్కువ మంది తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయడమే లక్ష్యంగా ఈ ఎన్నికల ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఘంటసాల :** రైతులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.మురళీకృష్ణ సూచించారు. శుక్రవారం ఘంటసాల మండల పరిధిలోని కొడాలి రైతు భరోసా కేంద్రం వద్ద ఓటు హక్కు వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ ఎస్.శ్యామల, ఏవో మురళీకృష్ణలు మాట్లాడుతూ కృష్ణా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజాబాబు ఆదేశాల మేరకు రైతులకు ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మే నెలలో జరగబోయే ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి రైతు ఓటు వేసి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద మహిళలకు ప్రత్యేక క్యూలైన్లు, టెంట్లు, కూర్చోవటానికి కుర్చీలు, టాయిలెట్లు, సజావుగా ఎన్నికల ప్రక్రియ జరగటానికి తగు ఏర్పాటు చేస్తారన్నారు. 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కు లేని వారు గ్రామంలోని బిఎల్వోను సంప్రదించవచ్చున్నారు. ఈ సారి 85 సంవత్సరాల నిండిన వయో వద్ధులు పోలింగ్ కేంద్రానికి రాలేని యెడల వారి ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేకంగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రాబోయే ఎన్నికల్లో ఎటువంటి ఒత్తిడిలకు గురికాకుండా నీతి, నిజాయితీతో ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు నిర్భయంగా ఓటు వేస్తానని రైతులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విఏఏ వెంకటలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి.నెం.9 / 2023
ఓ.ఎస్. నెం. 296 / 2018

లక్కోజి దుర్గ, భర్త: జగన్ మోహనరావు, హిందువు, వయస్సు 40 సం॥లు, గృహిణి, కైకలూరు టౌన్ & మండలం, కృష్ణాజిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా .... డిక్రీహోల్డర్

మరియు

కంద్రిక వీర వెంకట సత్య ప్రసాద్, తండ్రి: వెంకట సుబ్బారావు, హిందువు, వయస్సు 43 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 10/274, 2వ లైన్, రాజేంద్ర నగర్, గుడివాడ టౌన్ & మండలం, కృష్ణాజిల్లా. ....జడ్జిమెంట్ డెట్టార్

పై నెంబరు గల ఇ.పి.లో జడ్జిమెంట్ డెట్టారుకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు ఆర్డర్ 21 రూల్ 22 నోటీసులు పంపిననూ తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు జరుపుటకు పై కోర్టువారు ఉత్తర్వులు యిచ్చియున్నందున యిందుమూలముగా తెలియజేయటమైనది. కావున ది.02-04-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥ లకు పై కోర్టు వారి యెదుట జడ్జిమెంట్ డెట్టార్ స్వయముగా గానీ, మీ తరపున న్యాయవాది గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపవలెను. లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 02-04-2024
గుడివాడ.
తేదీ: 21-03-2024.

ఇట్లు,
పఠాన్ బాజీ షరీఫ్ ఖాన్
అడ్వకేట్ గుడివాడ, కృష్ణాజిల్లా.

వేలం ప్రకటన
IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT MACHILIPATNAM
E.P. No. 59/2022 in O.S. No. 266/2019

Between :
Sudagani Gurunadham ... DHR
And
Kagitha Pamideswara Rao ... JDR

యీ దిగువ ఉదహరించిన ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తిని పై నెంబరు వారెంటు బాకీ నిమిత్తం ది. 8-4-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై శ్రీ కోర్టువారి ఎదుట వేలం వేయబడును. సదరు పాడుకోదలచిన వారు వేలంపాటలో పాల్గొని పాడుకొనవలసినదిగా ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు :

కృష్ణాజిల్లా, మచిలీపట్నం, సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా, మచిలీపట్నం మండలం, పోతేపల్లి గ్రామ రెవిన్యూలోని పోతిరెడ్డిపాలెం గ్రామపంచాయతీలోని R.S. No. 86/2 లో వున్న య. 2.94 సెంట్లలో వున్న య. 1.14 సెంట్లు శేరీ మెరక భూమి దాని యొక్క హద్దులు
తూర్పు : కోన సుబ్రమణ్యం మరియు వగైరాల భూమి
దక్షిణం: మాదిరెడ్డి నాగేంద్రం మరియు వగైరాల భూమి
పడమర: మొగిలిశెట్టి ఝాన్సీలక్ష్మి మరియు వగైరాల భూమి
ఉత్తరం : ఉమ్మడి పంటబోదె
యీ హద్దుల మధ్య వున్న R.S. No. 86/2 లో వున్న య. 1.14 సెంట్లు శేరీ మెరక భూమి వేలం వేయబడును.

DHR Value : 16,00,000/-
Ameena Value : 20,00,000/-
Market Value : 20,52,000/-
Note : No encumbrances as per E.C.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వేలంవేయు తేది : 8-4-2024.

Md.Karimulla,
Advocate,
Machilipatnam.
Ph : 9963845469.

గ్రామ పంచాయతీ కార్యాలయం-పెద లింగాల
నందివాడ మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం: 02/2024/ పిఎస్ **తేది: 20-03-2024**

కృష్ణాజిల్లా నందివాడ మండలం, పెదలింగాల గ్రామపంచాయతీ నందు ఈ దిగువ షెడ్యూల్లో చూపిన ప్రకారం కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై ది. 01-04-2024 తేదీ నుండి ది. 31-03-2025వ తేదీ వరకు పనిచేయుటకు గాను ది. 28-03-2024వ తేదీ ఉదయం 11 గం.ల నుండి సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 3-00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారులు సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు లేదా సాల్వెన్సీ సర్టిఫికెట్ చెల్లించి ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు కార్యాలయము పని వేళలయందు పంచాయతీ కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	సంఖ్య	పనికాలము	ధరావతు
1)	ట్యాంక్ వాచర్	1	ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు	రూ.500/- లేదా తత్సమానపత్రము
2)	ఎలక్ట్రిషియన్	1	-డిటో-	-డిటో-
3)	ఆఫీస్ స్వీపర్	1	-డిటో-	-డిటో-

గమనిక :
1. గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ ఇవ్వబడును.
2.గతంలో పనిచేసిన,అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3. ఏ కారణము చేతనైనా టెండర్లు నిరాకరించుటకు గానీ, రద్దు చేయుటకు గానీ గ్రామ పంచాయతీ వారికి సంపూర్ణ అధికారం కలదు.

సం/- కలపాల సుధారాణి సర్పంచ్, గ్రామ పంచాయతీ, పెదలింగాల

సం/- జన్ను ఈశ్వరికుమారి, పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ, పెదలింగాల.

గ్రామ పంచాయతీ కార్యాలయం-చినలింగాల
నందివాడ మండలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం: 02/2024/ పిఎస్ **తేది: 20-03-2024**

కృష్ణాజిల్లా నందివాడ మండలం, చినలింగాల గ్రామపంచాయతీ నందు ఈ దిగువ షెడ్యూల్లో చూపిన ప్రకారం కాంట్రాక్ట్ లేబరు పద్ధతిపై ది. 01-04-2024 తేదీ నుండి ది. 31-03-2025వ తేదీ వరకు పనిచేయుటకు గాను ది. 28-03-2024వ తేదీ ఉదయం 11 గం.ల నుండి సీల్డు టెండర్లు సదరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గానీ స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 4-00 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదారులు సమక్షంలో సీల్డు టెండర్లు తెరువబడును. టెండరు దాఖలు చేయువారు నిర్ణయించిన ధరావత్తు లేదా సాల్వెన్సీ సర్టిఫికెట్ చెల్లించి ప్రభుత్వం వారి షరతులకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. మిగిలిన వివరములకు కార్యాలయము పని వేళలయందు పంచాయతీ కార్యదర్శి గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము	సంఖ్య	పనికాలము	ధరావతు
1)	ట్యాంక్ వాచర్	1	ది. 01-04-2024 నుండి ది. 31-03-2025 వరకు	రూ.500/- లేదా తత్సమానపత్రము
2)	ఎలక్ట్రిషియన్	1	-డిటో-	-డిటో-
3)	ఆఫీస్ స్వీపర్	1	-డిటో-	-డిటో-

గమనిక :
1. గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ ఇవ్వబడును.
2.గతంలో పనిచేసిన,అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3. ఏ కారణము చేతనైనా టెండర్లు నిరాకరించుటకు గానీ, రద్దు చేయుటకు గానీ గ్రామ పంచాయతీ వారికి సంపూర్ణ అధికారం కలదు.

సం/- దాసం చినరాబాబు, సర్పంచ్, గ్రామ పంచాయతీ, చినలింగాల

సం/- జన్ను ఈశ్వరికుమారి, పంచాయతీ కార్యదర్శి గ్రామ పంచాయతీ, చినలింగాల.

ధాన్యం బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు: గత రెండు నెలలుగా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసిన ప్రభుత్వం రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయకపోవడం దుర్మార్గమని రైతు సంఘం మండల కార్యదర్శి అన్నే సుబ్బారావు అన్నారు. శుక్రవారం కాటూరు గ్రామంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వరికుప్ప నూర్పిళ్ల దగ్గర నుండి ధాన్యపు మిల్లులు దాకా అనేక ఖర్చులు భారీ మొత్తంలో అయ్యాయని, రైతులకు అధిక భారంగా తయారయ్యాయని వెంటనే ధాన్యం బకాయిలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోడె పున్నయ్య, సజ్జ సత్యనారాయణ, వేమూరు సూరిబాబు, వేమూరు చక్రపాణి, వీరమాచనేని మధు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ఈ నెల 24వ తేదీ ఆదివారం తిరువూరు ఆస్టర్ రమేష్ అమరావతి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు హాస్పిటల్ ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పావులూరి శ్రీనివాసరావు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గుండె జబ్బులు, చిన్న పిల్లల గుండె జబ్బులు, మెదడు, నరాలు, వెన్నెముక, జీర్ణకోశ, షుగర్, థైరాయిడ్, ఊపిరితిత్తుల వ్యాధులు, కీళ్ల వాత వ్యాధులకు అనుభవజ్ఞులైన సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులు పాల్గొని వైద్య సేవలందిస్తారని తెలిపారు. బిపి, షుగర్, ఇసిజి, గుండె స్కానింగ్, ఊపిరితిత్తుల పరీక్ష, లివర్ ఫైబ్రో స్కాన్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఫ్లెక్సీలు, జెండాలు తొలగింపు

ప్రజాశక్తి-చల్లపల్లి: మండలంలోని మంగళాపురం గ్రామ పంచాయతీలలో మండల పరిషత్ అధికారి సిహెచ్.నాగలక్ష్మి, అధికారులు శుక్రవారం పర్యటించారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రభుత్వ ప్రైవేటు స్థలాలోల ఏర్పాటు చేసిన రాజకీయ నాయకుల విగ్రహాలు, శిలాఫలకాలు, ఫ్లెక్సీలు, జెండాలను పరిశీలించి వాటిని తొలగించారు. ఇళ్లపై జెండాలను ఏర్పాటు చేసుకోవాలన్న ఎన్నికల అధికారి అనుమతి తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఎన్నికలు ముగిసేంత వరకు గ్రామాలలో ప్రభుత్వ స్థలాలలో ఎటువంటి రాజకీయ నాయకుల విగ్రహాలను, శిలాఫలకాలను ఏర్పాటు చేయకూడదన్నారు.

టిడిపి కార్యాలయాన్ని ఢీకొన్న వ్యాను

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని కవుతరం ప్రధాన రహదారి సెంటర్‌లో శుక్రవారం తెల్లవారుజామున వ్యాన్ అదుపు తప్పడంతో టిడిపి కార్యాలయం తలుపులు ధ్వంసం అయ్యాయి. భవన యజమానులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సీసీ కెమెరా పుటేజ్ పరిశీలించారు. పరిశీలనలో వ్యాన్ ఢీకొన్నట్లు గుర్తించారు. ఉలవలపూడి గ్రామానికి చెందిన వ్యాన్‌గా గుర్తించారు. గుడివాడ నుంచి వస్తున్న వ్యాను డ్రైవర్ నిద్ర మత్తులో ఈ ప్రమాదం చేసినట్లు ఎస్ఐ గంటా సత్యనారాయణ తెలిపారు.

టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మచిలీపట్నం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొల్లు రవీంద్ర అన్నారు. శుక్రవారం స్థానిక 36, 37 డివిజన్లలో జనసేన, టిడిపి, బిజెపి శ్రేణులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

దోపిడీదారులకు బుద్ధి చెప్పండి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు
- 'సెంట్రల్'లో సిపిఎంకు ఆటో కార్మికుల మద్దతు

ఐక్యత చాటుతున్న ఆటో కార్మికులు

ప్రజాశక్తి-విజయవాడ: కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్న ప్రభుత్వాలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పిలుపునిచ్చారు. విజయవాడ రైల్వేస్టేషన్ ఆటో వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గత పదేళ్లలో రవాణా రంగాన్ని దెబ్బతీసిందన్నారు. సిఎన్జి, పెట్రోల్, డీజిల్ రేట్లు, ఇన్సూరెన్స్ చార్జీలు పెంచి ఆటో కార్మికులపై భారాలను మోపిందన్నారు. చట్టాల్లో మార్పులు తెచ్చి ఆటో, రవాణా కార్మికులు నేరస్తులుగా చిత్రీకరించి, భారీగా పెనాల్టీలు వేస్తూ, అక్రమంగా శిక్షిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాహన మిత్ర పేరుతో కార్మికులను మభ్యపరిచి, వివిధ రూపాల్లో భారాలు మోపిందని విమర్శించారు. ఓలా, ఉబర్ తదితర యాప్‌ల ద్వారా బడా కంపెనీలు కార్మికుల కష్టార్జితాన్ని కమిషన్ల రూపంలో దోచుకుంటుంటే ప్రభుత్వాలు వారికి వత్తాసుగా నిలబడుతూ కార్మికుల పొట్టగొడుతున్నాయని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీలు చేస్తున్న జాతీయ బ్యాంకులు నిరుపేదలు ఆటోలు కొనుగోలు చేసేందుకు రుణాలు ఇవ్వకుండా కుంటిసాకులు చెబుతున్నాయన్నారు. ఆటో స్టాండ్లు సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైల్వే రంగం ప్రైవేటీకరణ ఆటో కార్మికులకు ప్రమాదంగా మారిందన్నారు. నగరంలో రోడ్లు, ఫ్లైఓవర్, అండర్ బ్రిడ్జిలు సరిగా లేక రవాణా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. ఆటో, రవాణా కార్మికులను వంచించిన బిజెపి, వైసిపి ప్రభుత్వాలకు, వాటికి మద్దతునిచ్చే పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సెంట్రల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. దానిలో ఆటో కార్మికులు ముఖ్యభూమిక పోషించాలన్నారు. కార్మిక నేతలను, కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె దుర్గావళి అధ్యక్షత వహించగా సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గారావు, ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, కార్యనిర్వాహక కార్యదర్శి డి.కోటయ్య, రైల్వే స్టేషన్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్.సుబ్బరాజు, ఎ.వి.రెడ్డి, డి.రాజరత్నం (చిన్ని), ఎం.ప్రభుదాసు, ఎస్‌కె రఫీ, నాగిరెడ్డి, నాగూర్, కె.శ్రీనివాసరావు, నాగరాజు, రామలింగయ్య పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

ప్రజాశక్తి-పెడన: ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకోవాలని డిఎస్‌పి మహమ్మద్ అబ్దుల్ సుభాన్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ పరిధిలోని ప్రధాన రహదారులను మరియు పురవీధుల్లోనూ కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి ఆదేశాల మేరకు బందరు సబ్ డివిజన్ పెడన పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సుభాన్ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా ప్రజలకు ఆయుధమైన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించు కోవాలన్నారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా ప్రజలకు పనిచేయడానికి పోలీసులు శక్తి వంచన లేకుండా కషి చేస్తారని వివరించారు. నిష్పక్షపాత, పారదర్శకమైన ఎన్నికల లక్ష్యంగా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని పట్టణ పుర ప్రజలకు భరోసా ఇచ్చారు. డిటిసి డిఎస్పి రమేష్, సిఐలు, ఎస్సైలు సిబ్బంది ఈ ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్నారు.

డిఇఒకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

మూల్యాంకనంలో మినహాయింపు కోరుతూ యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఒకటో తేదీ నుంచి జరిగే ఎస్ఎస్‌సి స్పాట్ మూల్యాంకనంలో దీర్ఘకాలిక వ్యాధులు, దూర ప్రాంతాల వారికి, 58 సంవత్సరాలు నిండిన వారికి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.మనోహర్‌కుమార్, ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య కోరారు. ఈ మేరకు శుక్రవారం డిఇఒ యువి సుబ్బారావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సుందరయ్య మాట్లాడుతూ విజయవాడలో జరిగే మూల్యాంకనంలో దూర ప్రాంతాల వారిని మినహాయింపు ఇవ్వాలని కోరారు. అలాగే గుండె ఆపరేషన్, కిడ్నీ, కేన్సర్ ఇతర దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారికి, 58 సంవత్సరాలు నిండిన వారికి మినహాయింపు ఇవ్వాలన్నారు. విద్యా శాఖలో ఉన్న సీనియారిటీ లిస్టు ప్రకారం మాత్రమే విధులు కేటాయించాలని కోరారు. డివైఇఒల నుంచి ముందుగానే సమాచారం తీసుకుని విధులు వేయకుండా చూడాలన్నారు.

ఎఆర్‌సి ఫార్మ్ ఫ్లాట్‌ఫారమ్ ఏర్పాటు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రముఖ వ్యవసాయ శాస్త్రాల సంస్థ ఎఫ్ఎంసి ఇండియా రైతులకు పంట దిగుబడి పెంచడంతో పాటు, అన్ని విధాలుగా సహాయం చేసేందుకు వివిధ అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఎఫ్ఎంసి ప్రాంతీయ అధ్యక్షులు రవి అన్నవరపు అన్నారు. నగరంలోని ఎఫ్ఎంసి సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు పూర్తి సమాచారం అందించేందుకు ఏఆర్సీ ఫార్మ్ ఇంటిలిజెన్స్ ఫ్లాట్‌ఫారమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా రైతులకు క్షేత్రస్థాయి పరిస్థితులు, చీడ, పీడల ఒత్తిడిని పర్యవేక్షించడంలో సహాయపడుతుందన్నారు. నేడు రోజు రోజుకూ పెరుగుతున్న వ్యవసాయ సమస్యలను అధిగమించేందుకు రైతులకు వివిధ కార్యక్రమాలను నిర్వహించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. సమర్థవంతమైన పంట సంరక్షణ కోసం రియల్ టైమ్ క్షేత్రస్థాయి పరిజ్ఞానం ఆధారంగా రైతులు నిర్ణయాలు తీసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

స్మాల్ ఫైనాన్స్‌తో హెల్త్ కేర్ ఒప్పందం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ఈఎస్ఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ - హెల్త్ కేర్ ఇన్సూరెన్స్ సంస్థలు ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా వినియోగదారులకు ఆర్థిక పరిష్కారాలను అందించేందుకు ఉపయోగపడుతుందని సంస్థ ప్రతినిధి ఎం.ఎస్.రాజు తెలిపారు. నగరంలోని స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ ఒప్పందం బ్యాంకింగ్ లేని, తగినంతగా బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని వారికి ఆర్థిక స్థిరత్వాన్ని అందించాలనే నిబద్ధతను స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు అందిస్తుందన్నారు. ఈఎస్ఎఫ్ ఫైనాన్స్ బ్యాంక్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ ద్వారా ఆరోగ్య భీమా కల్పించడంతో పాటు పలు పరిష్కారాలను కూడా సులభతరం చేస్తుందన్నారు. రానున్న కాలంలో హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజిని అందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు నగరంలోని హెల్త్‌కేర్ ఇన్సూరెన్స్‌లో సంప్రదించవచ్చన్నారు.

వంశీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

ప్రజాశక్తి-గన్నవరం: వైసిపి గన్నవరం నియోజకవర్గ కార్యాలయం వద్ద శుక్రవారం వైసిపికి చెందిన వంశీ, టిడిపికి చెందిన యార్లగడ్డ అనుచరులు మోహరించడంతో అలజడి చోటుచేసుకుంది. మరోసారి రాళ్ల యుద్ధం జరుగుతుందని భయపడ్డారు. గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోయింది. వైసిపి కార్యాలయం వద్ద ఉన్న సిద్ధం పోస్టర్‌ను ఫొటో తీసిన కడప టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి, ఆమె కూతూరు మెడికో ఉన్న కారును వంశీ అనుచరులు అడ్డుకున్నారు. కారులో ఉన్న వారు సరిగా సమాధానం చెప్పకపోవడంతో ఓలుపల్లి మోహనరంగా, మేచినేని బాబు నేతృత్వంలో యువకులు కారును అడ్డగించి నిలిపివేశారు. కొద్ది నిమిషాల తర్వాత ఎంపిపి అనగాని రవి, జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి కూడా అక్కడికి వచ్చారు. దీంతో రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిగా కార్యాలయం వద్దకు పరుగులు తీశారు. కొంతసేపటి తర్వాత గన్నవరం సిఐ ప్రసాద్, ట్రాఫిక్ సిఐ రాజు కారులో ఉన్న వారితో మాట్లాడేందుకు కిందకు దిగాలని చెప్పినా వారు నిరాకరించారు. వారు ఫోన్ చేసిన నిముషాల వ్యవధిలో టిడిపి నేత యార్లగడ్డ వెంకట్రావు అనుచరులు వంద మంది కార్లలో దూసుకొచ్చారు. దీంతో ఏం గొడవ జరుగుతుందోనని పోలీసుల సైతం కంగారు పడ్డారు. సిఐ ప్రసాద్ కారును అక్కడ నుంచి కొత్తపేట వైపుకు తీసుకువెళ్లారు. కొద్దిసేపటికి యార్లగడ్డ వెంకట్రావు కూడా కొత్తపేట వద్దకు వచ్చారు. పోలీస్ అధికారులతో కొంతసేపు మాట్లాడారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పోస్టర్లు ఉన్నా ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. చివరకు పోలీసులు కారులో ఉన్న వారి వివరాలు రాసుకొని పంపించి వేయడంతో సమస్య సద్దుమణిగింది.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.